ANDHRA JYOTI, Vijayawada. Regd No. 375 ★★★ Telephone: 1343.

చందారేట్లు

	నేరుగా	కోష్టాలా
	రూ. న.పై.	రూ. న.పై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

మనీ ఆర్డరు మేనేజరు, ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

C.T.L (కామన్‌వెల్త్ ట్రస్టు లిమిటెడ్) కాలికట్
ప్రపంచ ప్రసిద్ధి చెందిన బనియన్లకు
ఆంధ్రజ్యోతి డీలర్స్:- లక్ష్మీ జనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ.

సంపుటి 4 :: సంచిక 33 | విజయవాడ, ఆగస్టు 2, 1963 శుక్రవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

మాస్కో నుంచి ఇండియా కొనుగోలు చేస్తున్న ఆయుధాలు

శ్రీ భూతలింగం బృందం అందజేసిన జాబితాపై సోవియెట్ నిపుణుల పరిశీలన

మాస్కో, ఆగస్టు 1—

రష్యా నుంచి ఇండియా కొనుగోలు చేయదలచిన ఆయుధాల జాబితాను సోవియెట్ నిపుణులు పరిశీలిస్తున్నట్టు భారత రాయబార కార్యాలయం ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

ఇండియా రక్షణ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ భూతలింగం నాయకత్వాన రెండు వారాల క్రితం ఇక్కడికి వచ్చిన నిపుణుల బృందం ఈ జాబితాను అందజేసింది.

ఆయుధాల విషయంలో ఇండియాచేసిన విజ్ఞప్తులను, ప్రతిపాదనలను సోవియెట్ అధికారులు ప్రస్తుతం పరిశీలిస్తున్నారని ఆ ప్రతినిధి చెప్పారు.

భారతీయ నిపుణుల బృందం ఆగస్టు ఒకటవ తేదీన బయలుదేరి ప్రాగ్ వెళ్ళగలదని, వారం పదిరోజులలో తిరిగి ఇక్కడికి వచ్చి కర్చలను కొనసాగించగలదని ఆ ప్రతినిధి చెప్పారు.

రష్యాచే ఇండియాకు వైద్య పరికరాల సరఫరా

సోవియెట్ వైద్య పరికరాలను ఇండియాకు సరఫరాచేసే ఉద్దేశంతో ఒక ఒప్పందంపై నిన్న మాస్కోలో సంతకాలు జరిగినట్టు టాస్ ప్రకటించింది.

సోవియెట్ ప్రభుత్వ వాణిజ్య సంస్థ కాత్రికల అధ్యక్షుడు ఇవాన్ ఫిరిమోనోవ్ టాస్ విలేకరితో మాట్లాడుతూ ఇండియాకు రష్యా ఆధునిక వైద్య పరికరాలను, సాధనాలను సప్లయి చేయడానికి ఈ ఒప్పందం అవకాశమిస్తున్నదన్నారు.

ఒప్పందంపై సంతకాలు చేసిన ఒక భారతీయ ప్రయివేటు సంస్థ ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ అవసరమైతే ఇండియాలోని వైద్యశాస్త్ర నిపుణులకు సలహా ఇవ్వడానికి తాము తమ నిపుణులను కూడా పంపగల మన్నారు.

మంత్రిగా శ్రీ పెరేరా ప్రమాణ స్వీకారం

కొలంబో ఆగస్టు 1— సైనాలో ఇప్పటి వరకు సింహళం రాయబారిగా వున్న శ్రీ ఎ. బి. పెరేరా నేడు ఇక్కడ సిరిమావో బండార్‌నాయకే ప్రభుత్వంలో న్యాయశాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

ఇంతవరకు ఈ స్థానంలో వున్న శ్రీ పెర్నాండో కయిరోలో సింహళం రాయబారిగా నియమితులైనారు.

కడచిన పదేళ్ళతో వివిధ ప్రభుత్వశాఖలు రహస్యమైన ఎక్కువుల కొనుగోలు చేయడానికి, బిగించడానికి సంబంధించిన అక్రమాలను పరిశీలించడానికి 14 అడిటింగ్ బృందాలను నియమించాలని పంజాబ్ ప్రభుత్వం నిశ్చయించింది.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ మొన్న 29 వ తేదీన నిజామాబాద్‌లో జిల్లాపరిషత్తు కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం

"రక్షణ సమస్యల విషయంలో ప్రజానీకం విశేష త్యాగాలకు సన్నద్ధం కావాలి"

న్యూఢిల్లీ సభలో ప్రధాని నెహ్రూ ఉద్బోధ

గ్రామీణాభివికాసానికి ఉద్దేశించిన సమాజాభివృద్ధి ఉద్యమం పురోగమించకపోవడం శోచనీయమని ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 1—

దేశ రక్షణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి విశేష త్యాగాలు అవసరమని, ప్రజలు దానికి సిద్ధం కావాలని ప్రధాని నెహ్రూ నే డిక్కడ ఉద్బోధించారు.

రక్షణకు సంబంధించిన పెక్కు క్లిష్ట సమస్యలు మనముందున్నవని, ఈ విషయంలో ఇంకా ఎటువంటి త్యాగాలు చేయవలసి వుందో ఎవరికీ తెలియదని, కాని ఈ సమస్యల పరిష్కారానికి విశేష త్యాగాలు అవసరమని, ప్రజలు ఉత్సాహంతో దీనికి సిద్ధం కావాలని ఆయన అన్నారు.

వివిధ రాష్ట్రాలకు చెందిన సమాజాభివృద్ధి పంచాయతీ రాజ్ శాఖల మంత్రుల సమావేశానికి శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం చేశారు

గ్రామీణ ప్రాంతాలలో స్త్రీ పురుషుల ప్రమాణాల వికాసానికి ఉద్దేశించిన సమాజాభివృద్ధి, ఉద్యమం అభివృద్ధి చెందకపోవడం శోచనీయమైన విషయమని ఆయన చెప్పారు

త్యాగాలకు దిగి మనం మన విధానాలను వదలుకొంటున్నామని, ఈ విషయంలో మనం చేయవలసిన కృషి చేయడం లేదని ఆయన అన్నారు.

పంచాయతీ రాజ్‌ను గురించి ఆయన ప్రస్తావిస్తూ, దీనివి సగంలో నిలిపివేసే ప్రశ్న లేదని చెప్పారు నరక కూపానికి దారితీసినా, ప్రజలకు మనం అధికారం ఇవ్వాలని, తరువాత మనం నరక కూపంలోకి వెళితే అక్కడనుంచి తప్పక బయటపడగలమని ఆయన అన్నారు.

ప్రజలకు స్వేచ్ఛ అధికారం ఇవ్వకుండా పంచాయతీ రాజ్ పథకాన్ని ముందుకు తీసుకొని వెళ్ళలేమని ఆయన చెప్పారు

సహకార సంఘాలు అధిక సంఖ్యలో వుండాలనే తాను కోరతానని, అయితే ప్రభుత్వాధికారులు నిర్వహించే ఈ సంఘాలు ఉపయోగమని తాను భావిస్తానని ఆయన అన్నారు.

అధికారుల ప్రాపకం, ప్రభావంవంటి సహకార సంఘాలకు విముక్తి అవసరమని, ప్రజలే వాటిని నిర్వహించాలని శ్రీ నెహ్రూ చెప్పారు

మన సహకారోద్యమం అధికారుల పాపకం నుంచి విముక్తి చెందలేకపోతున్నదని ఆయన చెప్పారు.

వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, మిగిలిన అన్ని విషయాలను కడవాత వరిశీలించాలని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

"ఈ దేశంలో వ్యవసాయం విఫలమైతే, మనం విఫలమౌతాము. ప్రభుత్వం విఫలమౌతుంది. జాతి విఫలమౌతుంది. వ్యవసాయాన్ని పెంపొందించుకోవడంకంటె మనకు గత్యంతరం లేదు."

"స్వాతంత్ర్యం సిద్ధించి పదిహేను సంవత్సరాలు అయినా కూడా మనం తేలికగా పరిష్కరించగల సమస్యలను గురించే ఇంకా ఆలోచిస్తూ వుండడం బాధాకరమైన విషయం. అయినా పరిస్థితుల నుంచి మనం తప్పించుకోవలేము మనం సమస్యలను తీవ్రంగా పరిశీలించి వాటిని పరిష్కరించాలి.

"రాను రాను ఒకటి, రెండు సంవత్సరాలలో పంచాయతీ రాజ్, సమాజాభివృద్ధి ఉద్యమానికి క్లిష్టమైన పరీక్ష సమయం రావచ్చు.

"అయితే పాత మార్గంలోనే మనం నడువలేము గుర్తు చుకోవాలి పాత వినాదాలనే ఎల్లప్పుడు మనం పునరావృత్తంతలేము వినాదాలు కొన్ని సందర్భాలలో సహాయపడతాయి. అయితే అవి మనలను నిర్ణీత లక్ష్యాలవైపు పురోగమి పనేయడానికి అర్థసహాయం కాగలవు."

సమావేశానికి హాజరైన వారిని ఉద్దేశించి శ్రీ నెహ్రూ మాట్లాడుతూ ప్రధాన సమస్యల పరిష్కారాన్ని గురించి వారు ఆలోచించాలని.

ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గ సంక్షోభం

పరిష్కార సాధనకు అధిష్ఠానవర్గం కృషి

ఒకటి రెండు రోజులలో నిర్ణయం గైకొనడం సాధ్యపడగలదని పరిశీలకుల అంచనా

ఢిల్లీలో ప్రధాని నెహ్రూతో, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రితో యు. పి. ముఖ్యమంత్రి సంప్రతింపులు

మ్యాడ్రిడ్, ఆగస్టు 1—

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గంనుంచి ఎనిమిది మంది మంత్రులు, ఉప మంత్రులు రాజీనామా చేయగలమని ప్రకటించడంతో చరమస్థాయి నందుకొన్న రాజకీయ పరిస్థితి మరింతగా దిగజారినందున దీన్ని నివారించడానికి నిన్న ఇక్కడ ఉన్నతస్థాయి సంప్రదింపులు జరిగాయి.

మొన్నరాత్రి ఇక్కడకు వచ్చిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా ప్రధాని నెహ్రూను కలుసుకున్నారు. నిన్న ఉదయం తిరిగి లక్నోకు వెళ్ళబోయేముందు ఆయన కేంద్ర హోమ్ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి కలుసుకొని సుదీర్ఘ సంప్రతింపులు జరిపారు.

తదుపరి కేంద్ర హోమ్ మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ప్రధాని నెహ్రూను కలుసుకున్నారు. ఉత్తరప్రదేశ్ రాజకీయ పరిస్థితిపై వారభయులు చర్చించారని తెలుస్తున్నది

ప్రత్యర్థివర్గానికి చెందిన మంత్రి గోవిందవల్లభ్ పంత్ కూడా ప్రధాని నెహ్రూను మొన్న మధ్యాహ్నం కలుసుకున్నారు తదుపరి ఆయన కేంద్ర హోమ్ మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ఇక్కడ కలుసుకుని సంప్రతింపులు జరిపారు

ఆయన ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. పి. జైస్వాల్‌తో చర్చలు జరిపారు శ్రీ ఎ. పి. జైస్వాల్ కూడా ప్రధాని నెహ్రూను కేంద్ర హోమ్ మంత్రిని కలుసుకున్నారు.

శ్రీ మహావీర్ త్యాగి, కె. డి. మాలవీయ, శ్రీ ఎ. పి. జైన్‌ను కలుసుకుని సంప్రతింపులు జరిపారు.

శ్రీ సహాయ్ లక్నోలో వున్న ప్రత్యర్థి వర్గానికి చెందిన మంత్రులతో ఒకరితో టెలిఫోన్‌ద్వారా సంప్రతింపులు జరిపారు.

కేంద్ర హోమ్ మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి కూడా టెలిఫోన్‌లో లక్నోతో సంప్రతింపులు జరిపారు.

ఉత్తర పరిస్థితులలోని తీవ్ర పరిణామాల దృష్ట్యా, సమైక్యతతో వ్యవహరించాలని ప్రధాని నెహ్రూ, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులకు సూచించారని తెలుస్తున్నది.

ఉత్తరప్రదేశ్ సంక్షోభానికి ఒకటి రెండు రోజులలో పరిష్కార మార్గం కనుగొనడం సాధ్యపడగలదని అధిష్ఠానవర్గం వారు భావిస్తున్నారు.

మధ్యప్రదేశ్ నుంచి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య ఇక్కడకు తిరిగి రాగానే అధిష్ఠాన వర్గంవారు సంప్రదింపులు కొనసాగింపగలరని తెలుస్తున్నది.

ప్రత్యర్థివర్గం మంత్రులపై తనకు విశ్వాసం లేదని శ్రీ సి. బి. గుప్తా స్పష్టపరచడం దృష్ట్యా తాము తమ వైఖరినుంచి వెనకకు మళ్ళే సమస్యలేదని ప్రత్యర్థివర్గం ప్రతినిధి ఒకరు నిన్న వివరించారు.

ఆ స్థానవర్గం అనుమతి గైకొనకుండా శ్రీ సి. బి. గుప్తా కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సమావేశాన్ని మార్చాలు చేసిన వైఖరి పట్ల ప్రత్యర్థివర్గంవారు తమ తీవ్ర విరసనను తెలిపారు

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం జరగడం సఫలమైతే ముఖ్యమంత్రిగా వున్న శ్రీ సి. బి. గుప్తాకు మెజారిటీ లభించడం ఖరుగుతుందని వారు పేర్కొన్నారు.

ఉత్తర ప్రదేశ్‌లో రాజకీయ పరిస్థితి

లక్నో ఆగస్టు 1— ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా న్యూఢిల్లీ సందర్శించి తిరిగి వచ్చిన పిదపకూడా రాష్ట్ర రాజకీయ పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదు

శ్రీ సి. బి. గుప్తా నిన్న మధ్యాహ్నం ఇక్కడకు న్యూఢిల్లీనుంచి వచ్చారు ఆయన పత్రికలవారిని కలుసుకొనడానికి నిరాకరించారు.

పరిస్థితిలో మార్పులేదని, పైగా మంత్రివర్గ సంక్షోభం మరింతగా తీవ్రమైనదని, ఏ క్షణానైనా ఉపసంహరణ సంభవించే అవకాశ మున్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రత్యర్థి మంత్రివర్గ నాయకుడు, రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి పత్రికలవారితో మాట్లాడుతూ. నేటి పరిస్థితి దృష్ట్యా ఒకటి రెండు రోజులలో తమ నిర్ణయాలను గైకొనవలసి వుంటుందని అన్నారు.

ఈ నెల ఏడవ తేదీన జరుగనున్న కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో తాము అవలంబించదగు విధానాన్ని గురించి ప్రత్యర్థివర్గం మంత్రులు నిన్న చర్చలు జరిపారు.

మంత్రివర్గంలో వుండి ముఖ్యమంత్రికి ప్రతికూలంగా ఓటు చేయడం సాధ్యపడదని ప్రత్యర్థి వర్గంవారు భావిస్తున్నారు ముఖ్యమంత్రికి అనుకూలంగా ఓటు చేయడం జరిగితే తాము అమోదించని విధానాలను (ముఖ్యమంత్రి విధానాలను) సమర్థించినట్టుగా వుంటుందని, ఇదే తమను ఎదుర్కొంటున్న పెద్ద సమస్య అని ప్రత్యర్థివర్గ ప్రతినిధి వివరించారు.

అయితే ఇందులో రహస్య ఓటింగ్ పద్ధతి పరిష్కార మార్గం కానేరదని కూడా ఆయన తెలిపారు

కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సమావేశానికి ఎ. ఐ. సి. సి. ప్రతినిధి అధ్యక్షత వహించవచ్చునని ఆయన వెల్లడించారు.

అవసరమని భావించిన పక్షంలో తమ రాజీనామా లేఖలను సంపగలమని ప్రత్యర్థి వర్గ నాయకుడు త్రిపాఠి సూచించారు.

"గ్రామ ప్రజలపై అధికారం చూపే ఉద్యోగులు"

శ్రీ నెహ్రూ మందలింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 1—గ్రామ ప్రజలపై అధికారంచలాయించడానికి యత్నించే విలేజ్ లెవెల్‌వర్కర్లను, ఇతర సమాజాభివృద్ధి శాఖాధికారులను ప్రధాని నెహ్రూ నేడు గట్టిగా మందలించారు

రాష్ట్ర పంచాయతీరాజ్, సమాజాభివృద్ధి శాఖామంత్రుల సమావేశానికి శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవంచేస్తూ ప్రజలకు సేవచేయడం గ్రామ సేవకుల కర్తవ్యమని, వారు అధికారం చలాయించరాదని అన్నారు.

ఆలా ప్రజలపై అధికారం చలాయించడానికి యత్నించే గ్రామ సేవకుడు పనుప్రాంతంలోనికో, వరస్సులోనికో బ్రోసివెయ్యాలని ఆయన ఆగ్రహంతో అన్నారు.

దేశంలోని ప్రజలు ఎవరికీ భయపడకుండా తాము స్వేచ్ఛగా వున్నట్టు భావించ గలగాలని, తాను కోరుతున్నానని. అవసరమైతేశవనుకూడా కిందికి దింపివేయగలిగేటట్టుగా వారు తయారుకావాలని నెహ్రూ చెప్పారు.

అత్యంత ప్రధాన స్థానదని, దీన్ద్వారానే తక్కినవన్ని సమకూరగలవని శ్రీ నెహ్రూ అన్నారు.

పంచాయతీ రాజ్ ఉద్యమం వుద్దేశం మంచిదని, మన ప్రజలపై విశ్వాసం వుంచి, అధికారులు చేతులనుంచి అధికారాలు తీసుకొని వారికి అప్పగించడానికి ప్రయత్నించడమే దీని అంతిమ లక్ష్యమని ఆయన తెలియజేశారు.

ఒకసారి తమకుతామే పరిపాలించుకొనే శక్తి ప్రజలకు అలవరిస్తయితే, ఇక ఎంతమాత్రం వారు అధికారులపై ఆధారపడబోరని ఆయన చెప్పారు.

అంటే దాని అర్థం కోట్లాది ప్రజల మంచి అదృశక్తి వెలువడడమని, అదే ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసే నిజమైన మార్గమని ఆయన పలికారు.

ప్రాచీనకాలంలో అధికారం ఒకరులేక కొద్దిమంది వ్యక్తుల చేతిలో కేంద్రీకరించబడిందని, అ వ్యక్తి లేక ఆయన సైన్యం వోడిపోయినట్లు, నేటి పరిస్థితి అధికారదని శ్రీ నెహ్రూ తెలిపారు.

అధికార వికేంద్రీకరణ

అధికార వికేంద్రీకరణ జరగడం ప్రజాస్వామ్యంలోని ప్రధాన అంశమని, అధికారం ప్రజల చేతులలోనే వుంటుందని, తమ హక్కులను జాగ్రత్తగా పరిరక్షించుకుంటూ స్వపరిపాలనా శక్తి ప్రజలకు కలిగినట్టయితే స్వాతంత్ర్యానికి ఎట్టి ప్రమాదం వుండబోదని ఆయన అన్నారు.

సహకార సంఘాలు, పంచాయతీలపై అధికారుల ప్రభావం వుండరాదని తాను కోరడానికి కారణం అదేనని, కొన్ని ప్రాంతాలలో అధికారులతోపాటు, అనధికారులు కూడా వారికంటె హీనంగా ప్రవర్తిస్తున్నారని, దీనిని ప్రతిఘటించాలని ఆయన పలికారు.

ప్రభుత్వ ప్రణాళికలు

ప్రభుత్వం రూపొందించే ప్రణాళికలలో తప్పు లేదని, ఆ ప్రణాళికలు మంచివేనని, అయితే అవి అమలు జరగడంలోనే దెబ్బ తింటున్నవని ఆయన చెప్పారు.

దక్షిణాఫ్రికాలో క్రూర జాతి విచక్షణ విధానం: ఆఫ్రికా రాజ్యాల విజ్ఞప్తి

న్యూయార్క్, ఆగస్టు—1

వర్ణవివక్ష విధానాన్ని దక్షిణాఫ్రికా మార్చుకొనేటట్టు చేయడానికి సమర్థమైన చర్యలు తీసుకొనాలని 32 ఆఫ్రికా రాజ్యాలు భద్రతా సంఘానికి విజ్ఞప్తిచేశాయి.

భద్రతా సంఘం ఆఫ్రికాలోని 32 స్వతంత్ర రాజ్యాలు చేసిన అభ్యర్థనను పురస్కరించుకుని నిన్న భారత కాలమానం ప్రకారం రాత్రి రెండు గంటలకు ఇక్కడ సమావేశమై దక్షిణాఫ్రికా వర్ణవివక్ష విధానంపై చర్చించింది.

ఈ చర్చలో తాను పాల్గొనలేనని దక్షిణాఫ్రికా ప్రభుత్వం పురస్కరించింది

దక్షిణాఫ్రికా విధానంపై భద్రతా సంఘం మరొకసారి చర్చించడంవల్ల ఎట్టి ప్రయోజనం కలగదని దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గం పంపిన టెలిగ్రామును సమావేశంలో చదివారు

32 ఆఫ్రికా రాజ్యాల తరఫున నిగేరియా ప్రతినిధి డాక్టర్ జాన్ కరీఫా మాట్లాడుతూ దక్షిణాఫ్రికాలో ప్రస్తుతమున్న పరిస్థితి ఆఫ్రికా ఖండం శాంతి భద్రతలకు ప్రమాదకరంగా పరిణమించినదని ఉద్ఘాటించారు.

నైజీరియా ఆఫ్రికాలో దక్షిణాఫ్రికా ప్రభుత్వం దమన నీతిని కూడా డాక్టర్ కరీఫా ఈ సమయంలో వివరించారు.

నైజీరియా ఆఫ్రికా (నైజీరియా) పై దక్షిణాఫ్రికా పెత్తనానికి స్వస్తి చెప్పాలని ఆయన కోరాడు.

టునీషియా విదేశాంగ మంత్రి శ్రీ మాంగ్లిమ్ మాట్లాడుతూ పరిస్థితిని దక్షిణాఫ్రికా బహిష్కరణ విషయంలో గత నవంబరులో జనరల్ అసెంబ్లీ చేసిన తీర్మానానికి అనుగుణంగా భద్రతాసంఘం తీర్మానించాలని కోరారు.

బోకారో ఫ్యాక్టరీకి అమెరికా సహాయం

నిరోధించడానికి ఉద్దేశించిన తీర్మానానికి విదేశ వ్యవహారాల ఉపసంఘం తిరస్కృతి

వాషింగ్టన్, ఆగస్టు 1—

ఇండియాలో ప్రభుత్వరంగంలో నెలకొల్పనలచిన బొకారో ఉక్కు కర్మాగారానికి అమెరికా సహాయం చేయకుండా నిరోధించడానికి ఉద్దేశించిన ప్రతిపాదనను అమెరికన్ కాంగ్రెస్ విదేశీ వ్యవహారాల ఉపసంఘం నిన్న తిరస్కరించింది.

1963 జులై 2 శుక్రవారం
శ్రీశోభకృతునామ సంవత్సర
శ్రావణ శుద్ధ ద్వాదశి
ద్వాదశి : వ॥ 3.12
మూల : రా॥ 9.29
శేషవర్జ్యం: ఉ॥ నుంచి 6.05 వరకు
రా॥ 7.46 ,, 9.29 ,,
1963 ఆగస్టు 3 శనివారం
శ్రీశోభకృతునామ సంవత్సర
శ్రావణ శుద్ధ త్రయోదశి
త్రయోదశి : సా॥ 3.46
పూర్వాషాఢ : రా॥ 10.33
వర్జ్యం: ఉ॥ 7.31 నుంచి 9.10 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

సగం మంచి

పాఠ్య గ్రంథాలపై అమ్మకం పన్ను రద్దుపై శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ప్రవేశపెట్టిన సవరణకు నిన్న సమ్మతించినందుకు ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారికి మా ధన్యవాదాలు. శ్రీ విశ్వనాథంగారు తమ సవరణను కేవలం పాఠ్య గ్రంథాలకే ఎందుకు పరిమితం చేశారో తెలియదు. అన్ని పుస్తకాల అమ్మకంపై పన్ను రద్దును ఆయన కోరివుంటే, అందుకైనా ఆర్థికమంత్రికి అభ్యంతరం వుండేది కాదేమో! ఈ పన్ను రద్దుకు ఇదివరలో శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ప్రాతికూల్యాన్ని వెల్లడించి వుంటవచ్చు. అయితే, అమ్మకం పన్ను చట్టం సవరణ కారణంగా రెండు కోట్ల రూపాయల మేరకు అదనంగా ఆదాయం రాబోతున్నందున అన్ని పుస్తకాలపై పన్ను రద్దును కోరినా, అందుకు ఆర్థికమంత్రి బహుశా అంగీకరించి వుండేవారు.

పుస్తకాలపై పన్ను—అవి పాఠ్య గ్రంథాలు కానివ్వండి, ఇతర గ్రంథాలు కానివ్వండి—విద్యా వ్యాప్తిపై పన్ను, విజ్ఞాన సముపార్జనపై పన్ను, మానసిక వికాసంపై పన్ను. ఈ కారణానే పుస్తకాలను అమ్మకం పన్ను నుంచి మినహాయించడం సముచితం కాగలదని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇదివరలో ఒక సూచన చేసింది. పూర్తిగా నో, పాక్షికంగానో పెక్కు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సూచనను ఇదివరలోనే అమలులోకి తెచ్చాయి. కొన్ని రాష్ట్రాలు అన్ని పుస్తకాలపై అమ్మకం పన్నును రద్దుచేయగా, మరికొన్ని పాఠ్య గ్రంథాలను, వేరొకకొన్ని ఇతర గ్రంథాలను ఆ పన్నునుంచి మినహాయింపు చేశాయి. నేటివరకు అన్ని పుస్తకాలపై పన్ను వేస్తూవచ్చిన రాష్ట్ర ప్రభుత్వం బహుశా మనదొక్కటే!

ఒకవైపున నిర్బంధోచిత ప్రాథమిక విద్యా విధానాన్ని ప్రవేశపెడుతూ మరొకవైపున పాఠ్య గ్రంథాలపై పన్ను వేయడంలో పరస్పర వైరుధ్యం కానవస్తుంది. పుస్తకాల మొత్తం ధరలో అమ్మకం పన్ను ఎన్నో వంతు అనే ప్రశ్న ఈ సందర్భంలో ఉత్పన్నం కారాదు. నిరక్షరాస్యత నిర్మూలన కృషిలో మనం త్వరగా విజయాన్ని సాధించాలంటే, జీతం లేకుండా చదువు చెప్పడంతో పాటు పాఠ్య గ్రంథాలను ఉచితంగా సప్లయి చేయడం కూడా అవసరం. అట్టి పరిస్థితిలో పుస్తకాలపై స్వాధీనంగానైనా సరే పన్ను తగునా?

కాగా, పాఠ్యేతర గ్రంథాలపై పన్ను విధింపు కూడా అవాంఛనీయం. గ్రంథ పఠనాన్ని ప్రోత్సహించడానికి గ్రంథాలయాలను సంస్థాపిస్తున్నాము. వాటి ప్రారంభానికి పోషణకు "లైబ్రరీ సెస్సు" విధిస్తున్నాము. గ్రంథ పఠనాసక్తిని పెంచడానికి పుస్తకాలపై పన్ను కొంతవరకు విధూతాన్ని కలిగిచదా? ఈ సందర్భంలోకూడా పుస్తకం ఖరీదులో అమ్మకం పన్ను ఎన్నో వంతు అనే ప్రశ్న రారాదు. పైగా, పుస్తకం ఖరీదులో పన్ను అత్యల్పమైతే, దాన్ని వదులుకొనడానికి ప్రభుత్వం ఎందుకు సంకోచించాలి?

పుస్తకాలపై అమ్మకం పన్ను రద్దు కోర్కెను సగం వరకు మన్నించిన శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు మిగిలిన సగాన్ని కూడా, వెంటనే కాకపోతే మరికొన్ని నెలల తర్వాతనైనా, మన్నించగలరనే ఆశిస్తున్నాము. అభ్యున్నతిని సాధించిన దేశాలలో పాఠ్య గ్రంథాల కంటె ఇతర గ్రంథాలే అధికంగా అమ్ముడు పోతూ వుండవచ్చు. కాని, మన దేశంలో మాత్రం పాఠ్య గ్రంథాల అమ్మకమే అత్యధికం. వాటిపై అమ్మకం పన్నును రద్దు చేసిన మీదట ఇతర గ్రంథాలద్వారా రాగల ఆదాయం నామమాత్రమైనదే కాగలదు. అయినా, దీన్ని వదులుకొనడానికి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు సమ్మతించకపోతే, గ్రంథపఠనను ఆయన "లగ్జరీ"గా భావిస్తున్నట్టు తీర్మానించుకొనవలసి వుంటుంది.

ఏ మంచిపనిని సగం మాత్రమే చేసి విడిచి పుచ్చడం తగదు. అందువల్ల పాఠ్యేతర గ్రంథాలపైకూడా పన్ను రద్దుకు కావలసిన సవరణను అమ్మకం పన్ను చట్టంలో ఆర్థికమంత్రి స్వయంగానే అనతి కాలంలో ప్రవేశ పెట్టగలరని విశ్వసిస్తున్నాము.

హైదరాబాద్‌లో హిందీ నాటకాల ప్రదర్శనం సమాప్తి

హైదరాబాద్, ఆగస్టు 1—కేంద్ర రేడియో, సమాచార శాఖకు చెందిన "సాంగ్స్, డ్రామా డివిజన్" ఆధ్వర్యాన ఏర్పాటైన పది రోజుల హిందీ నాటక ప్రదర్శనోత్సవం మొన్నటితో ముగిసింది.

మొన్న "ఆరామ్" అనే మూడంకాల నాటకాన్ని ప్రదర్శించారు.

మరాఠీ భాషలో ముగ్గురు రచయితలు వ్రాసిన ఈ నాటకాన్ని హిందీలోకి అనువదించి చేసిన ఈ ప్రదర్శన ప్రేక్షకులను రంజింపచేసింది.

'సాంగ్స్, డ్రామా డివిజన్' డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పి. రమణారావు సభికులకు స్వాగతం చెప్పారు.

ప్రదర్శన అనంతరం రాష్ట్ర న్యాయ సమాచార శాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ బృందాన్ని అభినందిస్తూ, నాటక ప్రదర్శన సందర్భంలో వారి రంగస్థల సాంకేతిక నిపుణతను స్థానిక నాటక బృందాలు అలవరచుకోవాలన్నారు.

అధ్యక్షతభావిలో ఈ బృందం మరొక సారి హైదరాబాద్ రాగలదన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

చెరకు ధర నిర్ణాయక సంస్థ

కేంద్ర ప్రభుత్వంచే ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 1—చెరకు కంట్రోలు ఉత్తర్వు సమసరించి తక్కెర ఉత్పత్తిదారులు అదనంగా చెల్లించవలసిన ధరను నిర్ణయించడానికై చెరకు (అదనపు) ధర నిర్ణాయక సంస్థను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ఈ సంస్థలో ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ స్పెషల్ అక్కౌంట్స్ ఆఫీసర్ శ్రీ సి. పి. ధర్; ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ తక్కెర సాంకేతిక విభాగం డైరక్టర్ శ్రీ ఎన్. పి. తండ్రా, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు వుంటారు.

మలేసియా భవిష్యత్తు

మనిలా శిఖరాగ్రసభలో నిర్ణయం కాగలదని మలయా ప్రధాని గుర్తించినారట

బోర్నియో సమస్యను రిఫరెండం ద్వారా సమితి నిర్ణయించవలసి వుంటుందని ఇండొనీసియా వర్గాల వివరణ

మనిలా, ఆగస్టు 1—

మలేసియా సమాఖ్య భవిష్యత్తును శిఖరాగ్ర సభ మాత్రమే నిర్ణయించగలదని మలయా ప్రధాని విశ్వసిస్తున్నట్టు ఇండొనీసియా అధికార ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ తెలియజేశారు.

మలేసియా సమాఖ్య నిర్మాణంపై సమితి ప్రధాన కార్యదర్శి ఊతాంట్‌కు ఆందజేయవలసింది శిఖరాగ్ర సభ ఒప్పందమేనని లండన్ ఒడంబడిక నిష్ప్రయోజనమవుతుందుకు అబ్దుల్ రహమాన్ గుర్తించారని ఇండొనీసియా ప్రతినిధి పేర్కొన్నారు.

మలేసియాలో చేరడానికి బ్రిటిష్ బోర్నియో ప్రజలు అంగీకరిస్తారా లేదా అనే విషయాన్ని ఊతాంట్ తెలుసుకొనవలసి వున్నదన్నారు.

ఈ త్రింద వివరించే ప్రయోజనాల నిమిత్తం ఇండొనీసియా మలయా వ్యతిరేక విధానాన్ని మార్చుకొనగలదని ఆయన చెప్పారు. మలేసియా ప్రాంతంలో యుద్ధం సంభవించగల అవకాశాలను, మరికొన్ని ప్రమాదాలను ఊతాంట్ దృష్టికి తీసుకొనిరావడానికి మలేసియా సమాఖ్య నిర్మాణం విషయంలో మలయా ప్రధాని సద్దుబాటు వైఖరిని అవలంబించడానికి వీలుగా ఈ ప్రాంతంలో ఉద్రిక్తతను సృష్టించడానికి—

మలేసియా సమాఖ్యకు సంబంధించినంత వరకు సమితి ప్రధాన కార్యదర్శి ఊతాంట్‌కు కొన్ని సూచనలు చేసేవిషయమై టుంకు అబ్దుల్ రహమాన్, ఇండొనీసియా అధ్యక్షుడు సుకర్నో ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు మకాపాగల్‌లతో సద్దుబాటు ఒప్పందానికి వచ్చి వుండవచ్చునని భావిస్తున్నట్టు ఈ ప్రతినిధి తెలియజేశారు.

"మలేసియా నిర్మాణం కొనసాగుతుంది": మలయాసర్గాల ఆశాభావం

మలేసియా సమాఖ్య నిర్మాణం అవుతున్న ప్రకారం ఆగస్టు 31 వ తేదీన ఏర్పడవచ్చునని మనిలా శిఖరాగ్రసభ తీర్మానాన్ని ఊతాంట్ సమ్మతించగలరని శిఖరాగ్ర సభకు హాజరైన మలయా ప్రతినిధులకు సన్నిహితంగా వున్న వర్గాలద్వారా నిన్న ఇక్కడ తెలియవచ్చింది.

ఉత్తర బోర్నియో, సారవాక్ ద్వీపాలలో మలేసియా సమాఖ్యపై ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి వీలుగా సమాఖ్య నిర్మాణాన్ని తాను వాయిదా వేయడానికి అంగీకరించాలని ఊతాంట్ మలయా ప్రధానిని కోరవలెనన్న ఇండొనీసియా ప్రతిపాదన అతి స్వల్ప విషయమని ఈ వర్గాలు భావిస్తున్నవి.

ఉత్తర బోర్నియో, సారవాక్ ప్రజల అభిప్రాయాన్ని సేకరించే సమస్యను ఊతాంట్ నిర్ణయానికి విడిచిపెట్టడం తమకు అభిమతమేనని మలయా ప్రధాని నిన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

ఫిలిప్పైన్స్ విదేశాంగ మంత్రి శ్రీ సాల్వడార్ లాపెజ్ మాట్లాడుతూ శిఖరాగ్ర సభ ముందు రెండే రెండు సమస్యలు వున్నవని ఇవి మలేసియా, "మపిలిండో" (మలయా, ఫిలిప్పైన్స్, ఇండొనీసియా సమాఖ్య)లని పేర్కొన్నారు.

మపిలిండో సమాఖ్య ఏర్పాటు కావాలని ఫిలిప్పైన్స్ ప్రతిపాదించింది.

శిఖరాగ్ర సభ చర్చలలో 'ఇచ్చిపుచ్చుకునే' ధోరణి

చర్చలు ఇప్పటివరకు ఇచ్చిపుచ్చుకునే ధోరణిలోనే కొనసాగినవని, సమావేశంలో పాల్గొన్న వారందరికీ ఆమోదయోగ్యంగా వుండే రీతిలో ఒక పథకం రూపొందించబడిందని. అయితే ఈ పథకంలో సమాఖ్య నిర్మాణాన్ని వాయిదావేసే అంశం పేర్కొనబడలేదని మలయన్‌వర్గాలు వెల్లడించినవి.

ఇండొనీసియా, ఫిలిప్పైన్స్‌ల అధ్యక్షులు, మలయా ప్రధాని సంతకాలు చేసిన ఒప్పందంలో సమాఖ్యను ఏర్పాటుచేసే తేదీ ఆగస్టు 31 అని పేర్కొనలేనని అయితే దీని అర్థం మలేసియా నిర్మాణాన్ని వాయిదా వేయడం కాదని ఈ వర్గాలు తెలియజేసినవి.

నిన్న జరిగిన చర్చలలో ఎంతో అభివృద్ధి కనిపించినదని నేడు తుది ఒప్పందం కుదరగలదని భావిస్తున్నామని ఫిలిప్పైన్స్ విదేశాంగ మంత్రి శ్రీ లాపెజ్ మలయా విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ మహమ్మద్ ఘజాలీ షఫీతో చెప్పారు.

ఉత్తర బోర్నియో సారవాక్‌లలో సమితి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిమిత్తం మలేసియా సమాఖ్య నిర్మాణాన్ని వాయిదా వేయడానికి మలయా నిర్ణయానికి విషయంలో ఇక్కడి దౌత్య పరిశీలకులు పదే పదే హెచ్చరిస్తున్నారు.

ఉత్తర బోర్నియోకు స్వయం నిర్ణయాధికార హక్కునిచ్చే పద్ధతిని నిర్ణయించడం ఊతాంట్‌కు విడిచిపెట్టాలని మలయా ప్రధాని వాదిస్తున్నారు.

శిఖరాగ్ర సభ నేటి మధ్యాహ్నానికి వాయిదా పడింది. మలయా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ పత్రికలవారితో మాట్లాడుతూ మలేసియా సమాఖ్య నిర్మాణం

డాక్టర్ స్టీఫెన్ వార్డ్

రెండు కేసులలో దోషిగా నిర్ణయం

లండన్, ఆగస్టు 1—డాక్టర్ స్టీఫెన్ వార్డ్ రెండు సందర్భాలలో అవినీతికరమైన సంపాదనవల్ల జీవిస్తున్నట్టు కోర్టు నిర్ధారణ చేసింది.

అయితే ఆయనపై మోపబడిన మరి మూడు ఆరోపణల విషయంలో ఆయన దోషికాదని న్యాయస్థానం నిర్ణయించింది.

క్రిస్టిన్‌కీలర్, మేర్లిన్ రైస్ - డేవీలు తనతో కలసివున్న కాలంలో వార్డ్ వ్యభిచార వృత్తిద్వారా వచ్చిన సంపాదనతో జీవించినట్టు జరిగిన ఆరోపణలలో ఆయన దోషిగా నిర్ణయించారు.

పోతే విక్టోరెట్, మార్గరెట్ రికార్డాల (ఈ యిద్దరు లోగడ శిక్షలు పొందిన వ్యభిచారిణులు) ద్వారా వచ్చిన అక్రమ సంపాదనతో వాళ్ళు జీవితాన్ని గడిపినట్టు చేయబడిన ఆరోపణను కోర్టువారు త్రోసిపుచ్చారు.

వ్యభిచార వృత్తికోసం యువతులను తీసుకురావలసిందని క్రిస్టిన్ కీలర్‌ను వార్డ్ ప్రోత్సహించినట్టు. ఇదే పని నిమిత్తం మిస్ "ఎక్స్"ను తీసుకురావడానికి యత్నించినట్టు జరిగిన ఆరోపణలను కూడా న్యాయస్థానం త్రోసిపుచ్చింది.

వార్డుకు తాను విధించిన శిక్షను ప్రకటించడానికి ముందు వార్డ్ కోర్టులో హాజరు కావడానికి తగినంత ఆరోగ్యంగా వున్నవనంగతి తనకు తెలియవలసివున్నదని న్యాయమూర్తి అన్నారు.

అయితే వార్డ్ కోర్టులో ఎప్పుడు హాజరు కావాలో నిర్ణయించే అవకాశంలేదని న్యాయమూర్తి అన్నారు.

ఈ కోర్టులో న్యాయమూర్తి విధించే శిక్షలపై తాము అప్పీలుచేయగలమని వార్డ్ తరపున న్యాయవాది కోర్టువారికి చెప్పారు.

స్పృహతప్పిన స్థితిలో వార్డ్

యాభై సంవత్సరాలు వయస్సుగల డాక్టర్ స్టీఫెన్‌వార్డ్ నిన్న స్పృహతప్పి పడిపోవడంవల్ల ఆయనను తన్నులో చేర్చారు.

నిన్న, ఉదయం వార్డ్‌ను అస్పత్రికి తీసుకు వెళ్ళారు.

వార్డుకు ఇంకా స్పృహరాలేదని నిన్న సాయంత్రం అస్పత్రి అధికారులు చెప్పారు.

వార్డ్ చాలా జబ్బుగా వున్నా, ఆయన కోలుకోగలడని ఆశిస్తున్నట్టు అస్పత్రి నిర్వాహకవర్గంవారు నిన్న విడుదలచేసిన ప్రకటనలో వున్నది.

స్టీఫెన్‌వార్డుకు ఇంకా స్పృహరాలేదని అగస్టు ఒకటవ తేదీ మధ్యాహ్నానికి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

కోర్టు విచారణపై వార్డ్ అభిప్రాయం

లండన్, ఆగస్టు 1—తనపై జరుగుతున్న కేసు రాజకీయ కక్షకోర్టే ఉద్దేశించబడినదిగా తాను భావిస్తున్నట్టు డాక్టర్ స్టీఫెన్ వార్డ్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారని "డెయిలీ ఎక్స్‌ప్రెస్" పేర్కొన్నది.

ఇది రాజకీయ కక్ష తీర్చుకొనడానికి ఉద్దేశించిన కేసు అని, ఎవరో ఒకరు త్యాగం చేయవలసి వున్నదని, అది తన వంతు అయినదని వార్డ్ చెప్పారట.

పంచాయతీరాజ్య వ్యవస్థ అధ్యయన బృందం

కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, ఆగస్టు 1— పంచాయతీ రాజ్య వ్యవస్థ సమీక్షకు ఉద్దేశించి ఒక సంవత్సరం క్రితం కేంద్ర సమాజాభివృద్ధి శాఖ నియమించిన అధ్యయన బృందం నిన్న నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించినది.

ఈ నివేదికను ప్రభుత్వం పరిశీలించవలసి వున్నది. దీనిని రెండు భాగాలుగా రూపొందించారు. ప్రథమ భాగంలో ఈ బృందం వారి సిఫారసులను పొందుపరచారు. రెండవ భాగంలో రాష్ట్రాలలోని పంచాయతీ రాజ్య వ్యవస్థను గురించి వివరించారు.

అధ్యయన బృందానికి పార్లమెంటు సభ్యులు శ్రీ కె. సంతానం అధ్యక్షులు. ఈ బృందంవారు పన్నెండు రాష్ట్రాలలో పర్యటించారు. రెండు జిల్లాపరిషత్తుల ఆర్థిక వ్యవహారాలను పరిశీలించారు.

బీహార్ వరదలు

పూర్ణియాజిల్లాకు ఎక్కువ నష్టం సంభవించినట్టు వార్త

పాట్నా, ఆగస్టు 1 — బీహార్‌లోని పూర్ణియా జిల్లాలో నాలుగు లక్షల జనాభా కలిగిన 484 గ్రామాలు తీవ్రంగా వరద దెబ్బకు గురియైనట్టు జిల్లామేజిస్ట్రేటు శ్రీ ఏ. ఏ. నయ్యర్ నిన్న పత్రికావిలేకరులకు తెలియజేశారు.

కొన్ని గృహాలు కూలిపోయినవని, పశువులుకూడా మరణించినవని. అయితే జనహాని సంభవించినట్టు తనకేమి వార్తలు రాలేదని ఆయన చెప్పారు.

జిల్లాలోని మరొకప్రాంతంలో కంకాయ్, మహానూన్ నదుల వరదలవల్ల 13 లక్షల జనాభాగల 356 గ్రామాలు దెబ్బతిన్నవని ఆయన తెలిపారు.

భదామీపట్టలో నూటికి 50 వంతులు, జనమువంటలో నూటికి 20 వంతులు ఈ వరదలవల్ల దెబ్బతిన్నట్టు ఆయన వివరించారు.

సహాయ కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నట్టు ఆయన తెలియజేశారు.

గంగానది బిహారియా సబ్‌డివిజన్‌లో రెండు వందల ఎకరాల వంట భూమిని ముంచివేసినందువల్ల అక్కడ నివసించే నాలుగు వందల కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు మాంఘీర్ నుంచి వచ్చిన ఒక వార్త తెలుపుతున్నది.

కోసినది వరద వల్ల మాంఘీర్ జిల్లాలోని దుమ్రి గ్రామంలో 130 గృహాలు కూలిపోయినవి.

గండక్, భాగ్మతీ నదుల వరదల వల్ల బిహారియా, బరియ తాలూకాలలోని మనువా పరిహార గ్రామాలకు ప్రమాదం సంభవించే సూచనలు కానవస్తున్నవి.

దర్భంగ జిల్లాలోని ఝంఝార్‌పూర్ వద్ద ఇటీవల కూలి-బాలన్ నది కరకట్టకు పడిన గండివల్ల 30 వరదరపు మైళ్ళ ప్రాంతానికి మించి ఎక్కువ భాగం దెబ్బ తినలేదని వరద నీరు తగ్గుతున్నదని, వల్లపు ప్రాంతంలో మాత్రమే ఇంకా నీరు నిలిచి వున్నదని అధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

మద్రాసు కమ్యూనిస్టు డిటెన్యూల విడుదల

మదాసు, ఆగస్టు 1— మద్రాసు రాష్ట్రంలోని జైళ్ళలోవున్న పదహారుమంది కమ్యూనిస్టు డిటెన్యూలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరవు చేసింది.

వారిలో రాజ్యసభ సభ్యుడు శ్రీ పి. రామమూర్తి, లోకసభ మాజీ సభ్యుడు శ్రీ కె. టి. కె. తంగమణి, శ్రీ ఎ. కళ్యాణసుందరం (ఎం ఎల్. ఏ) (పీరందయ ప్రస్తుతం పెరోల్‌మీద వున్నాడు) శ్రీ కె. అనందన్ నంబియార్, శ్రీ ఆర్. వెంకటాచలమ్‌లు వున్నారు.

విశాఖపట్నంలో ఆకాశవాణి కేంద్రం

విద్యామంత్రి శ్రీ పి.వి.జి. రాజుచే 4 వ తేదీన ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1— విశాఖపట్నంలో నెలకొల్పుతున్న కొత్త మీడియం వేవ్ రేడియో ట్రాన్స్‌మిటర్ కేంద్రానికి రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి వి జి. రాజు ఈ నెల నాలుగవ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ సందర్భంలో జరిగే ఉత్సవానికి కేంద్ర రేడియో, సమాచార శాఖామంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ఈ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాలను ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం నుంచి ఆగస్టు నాలుగవ తేదీ సాయంకాలం ఆయిదు గంటలకు వివరవచ్చు.

ఈ ప్రారంభోత్సవం ఆధారంగా రూపొందించే రేడియో వివేచనను తరువాత ఆదే రోజు రాత్రి ఎనిమిది గంటలకు ఆకాశవాణి హైదరాబాద్, విజయవాడ కేంద్రాల నుంచి ప్రసారం చేస్తారు.

విశాఖపట్నంలో నెలకొల్పుతున్న కొత్త ట్రాన్స్‌మిటర్ ప్రసార కార్యక్రమాలను మీడియం వేవ్ బ్యాండుపై 322.6 మీటర్లపై అనగా 930 కె. సి. ఎస్. పై వివరవచ్చు.

విశాఖపట్నం రేడియో కేంద్రం హైదరాబాద్ స్టేషన్‌కు అనుబంధంగా పనిచేస్తు మీడియం వేవ్ ప్రసారాలను ఆంధ్ర ప్రదేశ్‌లో ఈశాన్య ప్రాంతంలో 5600 చదరపు మైళ్ళ మేరకు విస్తరింపజేస్తుంది.

రాత్రి సమయాలలో వాతావరణం అనుకూలంగా వుంటే ఈ కొత్త ట్రాన్స్‌మిటర్ ప్రసారాలను ఇంకా దూరపు ప్రాంతాలలో వినవచ్చు.

న్యూఢిల్లీ నుంచి నరసరావ్ వార్తా ప్రసార కార్యక్రమాలు. జాతీయ కార్యక్రమాలు రిలే చేయడానికై విశాఖపట్నం వద్ద రిసీవింగ్ కేంద్రం కూడా ఏర్పాటు చేశారు.

వాతావరణం

మదాసు, ఆగస్టు 1—ఆగస్టు మూడవ తేదీ ఉదయం వరకు వాతావరణ సూచన: తెలంగాణా, కోస్తా ఆంధ్ర ప్రాంతాలలోని అన్ని జిల్లాలలో, రాయలసీమలోని కొన్ని ప్రాంతాలలో జల్లులు మొదలుకొని ఒక మోస్తరు వర్షం కురవవచ్చు.

ఇండియా-రష్యాలమధ్య స్నేహ సహకారాలు

దినదినాభివృద్ధి చెందుతున్నందుకు సోవియెట్ ప్రముఖుల హర్ష ప్రకటన

మాస్కో, ఆగస్టు 1—

శాంతి పరిరక్షణకు, శాంతియుత సహజీవనానికి జరుగుతున్న కృషిలో ఇండియా, సోవియెట్ యూనియన్‌ల మధ్య నానాటికి పెరుగుతున్న స్నేహ సహకారాలను వివరిస్తూ మొన్న శ్రీమతి ఇందిరాగాంధి గౌరవార్థం జరిగిన ఒక సభలో పలువురు సోవియెట్ ప్రముఖులు ప్రసంగించారు.

సోవియెట్ - ఇండియన్ సాంస్కృతిక సంఘంవారు ఈ సభను ఏర్పాటుచేశారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందాన్ని ప్రధాని నెహ్రూ బలపరచినందుకు ఈసభలో సోవియెట్ విద్యావేత్తలు తదితర ప్రముఖులు తమ హర్షాన్ని వ్యక్తంచేస్తూ శాంతికి, సహజీవనానికి జరుగుతున్న కృషిలో ఇండియా, సోవియెట్ యూనియన్‌లు కలసి పనిచేయగలవన్నారు.

ఒక దుక్కు కర్మాగారానికి చెందిన మహిళా ప్రతినిధి మాట్లాడుతూ ఇండియా, రష్యాల మధ్య మైత్రి కిలకాలం వర్ధిల్లాలన్న నినాదంతో తన ప్రసంగాన్ని ముగించింది.

శ్రీమతి ఇందిరాగాంధి తన ప్రసంగంలో అణ్వస్త్ర పరీక్షలపై పాక్షిక ఒప్పందాన్ని సాధించడంలో సోవియెట్ ప్రధాని కృషైవ్ వహించిన పాత్రను ప్రశంసించారు.

మాస్కోలో ప్రారంభమైన ఈ శాంతి చర్చలు దేశ దేశాలకు విస్తరించగలవని, సర్వత్రా స్నేహ పూర్వక వాతావరణాన్ని సృష్టించగలవని తాము ఆశిస్తున్నామని ఆమె వివరించారు.

మాస్కోలోని భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ ప్రసంగిస్తూ ప్రపంచంలో శాంతి పరిరక్షించాలన్నది ఇండియా, రష్యాల లక్ష్యమన్నారు.

రష్యన్‌ల శాంతియుత సహజీవన విధానాన్ని, ఇండియా అలీన విధానాన్ని కలిపి కలిపి చేయడానికి కొన్ని దేశాలు యత్నిస్తున్నవని ఆయన చెబుతూ, శాంతి, సహజీవన విధానాలకు రష్యా ఎలా కట్టుబడి వున్నదో, ఇండియాకూడా అలాగే శాంతి అలీన విధానాలకు కట్టుబడి వున్నదని భారత ప్రభుత్వం తరపున, ప్రజల తరపున తాను హామీ యిస్తున్నానన్నారు

అంతకు ముందు సోవియెట్, ఇండియన్ సాంస్కృతిక సంఘం అధ్యక్షుడు ప్రసంగిస్తూ సోవియెట్ యూనియన్‌లో భారతదేశం పరిస్థితులను అర్థం చేసుకొనగల సానుభూతి కలిగిన మిత్రుని చూడగలదన్నారు.

విద్య రంగాలలో ఈ రెండు దేశాల మధ్య సహకారానికి సోవియెట్ యూనియన్ తోడ్పడగలదన్నారు.

ప్రత్యేక యూనివర్సిటీకి చెందిన ఎగ్జిన్ తన ప్రసంగంలో కొరియా యుద్ధాన్ని అంతం చేయడంలో ఇండియా గావించిన కృషిని ప్రశంసించారు.

భారతదేశం ప్రజలపట్ల, ప్రధాని నెహ్రూ పట్ల రష్యన్‌లకు అమితమైన గౌరవ భావమున్నదని ఆయన తెలిపారు.

ఇండియా విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ మాట్లాడుతూ ప్రపంచంలో శాంతి సాధన కోసం ఇండియా, రష్యాలు రెండూ యత్నిస్తున్న వన్నారు.

సాంస్కృతిక సంఘం ప్రధాన కార్యదర్శి అనుప్రిఫ్ హిందీలో మాట్లాడుతూ భారత దేశానికి, సోవియెట్ యూనియన్‌కు మధ్య స్నేహ, సహకారాలు నానాటికి వృద్ధి చెందుతున్న వన్నారు.

సహకార చక్కెర ఫ్యాక్టరీల స్పెషలాఫీసర్

శ్రీ డి. కె. బ్రహ్మ నియామకానికి ముఖ్యమంత్రి సమర్థన

హైదరాబాద్, ఆగస్టు 1— సహకార చక్కెర ఫ్యాక్టరీల స్పెషలాఫీసర్‌గా శ్రీ డి. కె. బ్రహ్మ నియామకాన్ని శ్రీ సంజీవ రెడ్డి గట్టిగా సమర్థించారు.

శ్రీ బ్రహ్మ చాలకాలంపాటు ప్రభుత్వ పరిధిలోవున్న నిజాం చక్కెర ఫ్యాక్టరీలో పనిచేశారు

యంత్ర భాగాలు విరిగిపోవడంపై ఫ్యాక్టరీ ఏర్పాటు చేసిన కమిటీ దర్యాప్తు జరిపిన అనంతరం 1960 లో ఆయన సర్వీసునుంచి తొలగించారు.

శ్రీ వానిలాల్ స్వల్ప వ్యవధి తీర్మానానికి నేను అనే బిల్లుపై ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ఆగస్టు ఒకటినుంచి నేత సహకార నూలు మిల్లుల డైరక్టర్ల బోర్డును పునర్నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.

ఈ మిల్లులకు 4.83 లక్షల రూపాయల నష్టం వచ్చిందని, తరుగుదల కూడా కలుపుకుంటే నష్టం తొమ్మిదిలక్షల రూపాయల మేరకు చేరగలదని, ఈ సమస్యకి బాధ్యత పూర్తిగా నిర్వాహకులదేనని ఆయన అన్నారు.

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, ఆగస్టు 1—రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. రామకంఠారెడ్డి ఈ నెల 8 వ తేదీన వరంగల్ జిల్లాలోని పెడతారు. తిరిగి రాత్రికి ఆయన హైదరాబాద్ చేరుకుంటారు.

విద్యామంత్రి ఈ పి వి జి రాజు విశాఖపట్నంలో ఆకాశవాణి కేంద్రానికి ప్రారంభోత్సవం చేయడానికై రేపు ఇక్కడ నుంచి వాల్తేర్ బయలుదేరి వెడతారు

ఆగస్టు 5 వ తేదీన ఆయన తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు

శ్రీమతి ఇందిరాగాంధి

న్యూఢిల్లీ, ఆగస్టు 1—శ్రీమతి ఇందిరాగాంధి సోవియెట్ యూనియన్ పర్యటన అనంతరం నేటి ఉదయం తిరిగి ఇక్కడకు వచ్చారు.

ఇండియా సరిహద్దులో చైనా సేనల సమీకరణ

వార్త అసత్యమని శ్రీ పెరీరా చేసిన ప్రకటనపై "సిలన్ అబ్జర్వర్" విమర్శ

కొలంబో, ఆగస్టు 1—

ఇండియా ఉత్తర సరిహద్దులలో చైనా సేనల సమీకరణ జరుగుతున్నదని భారతీయ పత్రికలలో వచ్చిన వార్తలు అసత్యమని చైనాలోని సింహళ రాయబారి శ్రీ ఎ. బి. పెరీరా ప్రకటించడం రాజనీతజ్ఞత కాదని, అది ఆయన వృత్తి ధర్మం కూడా కాదని "సిలన్ అబ్జర్వర్" పత్రిక నిన్న పేర్కొంటూ ఈ దోషాన్ని ఆయన అంగీకరించాలని తెలిపింది.

చైనా నుంచి ఇక్కడికి రాగానే గత మంగళవారం రాత్రి ఒక విలేకరి ప్రశ్నకు సమాధానంగా పెరీరా పై ప్రకటన చేశారు.

"సిలన్ అబ్జర్వర్" పత్రిక ఇంకా ఇలా వ్రాసింది:

"చైనా-భారత వివాదం విషయంలో సింహళం పూర్తిగా తటస్థ విధానాన్ని అనుసరిస్తూ వచ్చింది.

"అలాంటి పరిస్థితిలో ఇప్పుడు చైనాలోని సింహళ రాయబారి వాస్తవానికి భారతవాదానికి పెద్ద "అబద్ధాలకోరుగా" పేర్కొన్నారు. ఇది ఎంతవరకు ఆమోదయోగ్యం?

"సరిహద్దులో చైనా వారి సేనల సమ

పి. ఏ. పి. వారి "పుణర్జన్మ"లో నాగేశ్వరరావు, కృష్ణకుమారి

నిర్మాణంలో వున్న తెలుగు చిత్రాలు

"ఎప్పుడొచ్చారండీ? నాలుగు రోజులుంటారా?" అనే మాటలు - ఇటీవలలో హైదరాబాదు వాస్తవ్యులు నాగేశ్వరరావును చూచి అనేవారు. ఇప్పుడా మాటలు మద్రాసు వారి వరమైనాయి. ఆయన హైదరాబాదులో కాపురం వుంటూ మద్రాసు వస్తున్నారు ఇప్పుడు. ఇదివరలో ఇక్కడ వుంటూ అక్కడికి వెళ్ళేవారు. అందుకనే మద్రాసులో నాగేశ్వరరావును చూచినవాళ్ళు కొత్త వారిని చూచినట్టు పలకరిస్తూ "ఎప్పుడొచ్చారండీ? నాలుగు రోజులుంటారా?" అంటున్నారు. ఇటీవల వాహినీ స్టుడియోలోని ఏదో నెంబరు ఫ్లోరులో బాబూ మూవీస్‌వారి "మూగ మనసులు" సెట్టుమీద నాగేశ్వరరావు పాత్రధారిగా కనిపించారు. పై ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ ఈ నెలాఖరుదాకా ఇహూ వుంటా వస్తారు. వచ్చే నెల మొదటి వారంలో మరల వచ్చి, మూడో వారం దాకా వుండగలననికూడా చెప్పారు.

ఆ రోజు పాట చిత్రీకరణ జరుగుతున్నది. నాగేశ్వరరావు డోలు వాయిస్తున్నారు-కొంతమంది వర్తకులు నాట్యం చేస్తున్నారు. దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు అటూ ఇటూ తిరుగుతూ హడావిడిగా వున్నారు. "ఆటు"అంటే రికార్డింగ్ థియేటర్. అక్కడ వారి పాట రికార్డు అవుతోంది. "ముద్దబంతి పూవులో మూగకళ్ళ పూసులో"అనే చక్కని గీతాన్ని ఆత్రేయ వ్రాశారు. ఘంటసాల పాడుతున్నారు. ఈ చిత్ర సంగీత దర్శకుడు కె. వి. మహదేవన్, వాహిని సౌండ్ ఇంజినీర్ శివరామ్ పాటను రికార్డు చేస్తున్నారు.

డి. వి. ఎస్. ఆదిపతి నారాయణ కూడా అక్కడే కూచునున్నారు. వారి "దాగుడు మూతలు" షూటింగ్, ఆగస్టు ఒకటి నుంచి ఐదవ తేదీ దాకా జరుగుతుందని, సెట్టు నిర్మాణంలో వుందని చెప్పారు. రమణారెడ్డి, సూర్యకాంతం, శారద మున్నగువారు ఈ సెట్టులో పాల్గొంటారు ఈ చిత్రాన్ని కూడా ఆదుర్తి సుబ్బారావే డైరెక్టు చేస్తున్న విషయం పాఠకులకు విదితమే.

అన్నపూర్ణావారు కొత్తచిత్రం ప్రారంభించేశారు "మూగమనసులు" పూర్తి చేయాలని బాబూ మూవీస్‌వారు వాంఛిస్తున్నారు దగ్గర దగ్గర మూడువంతులు చిత్రం పూర్తయింది. సావిత్రి, జమున, సూర్యకాంతం, గుమ్మడి, పద్మనాభం, నాగభూషణం మున్నగువారుకూడా తారాగణంలో వున్నారు. పి. ఎల్. రాయ్ ఛాయాగ్రహణమూ, ఆత్రేయ రచనా, పి. సుందరం నిర్మాణమూ-నిర్వహిస్తున్నారు.

తెలుగులో 'శారద'

ఏ. ఎల్. ఎస్. ప్రొడక్షన్స్‌వారు కొంతకాలం క్రిందట "శారద" అనే తమిళ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం తమిళనాడులో పేరు ప్రఖ్యాతులతోపాటు కాసులు కానుకలూకూడా అందుకున్నది. ఇటీవల భారత ప్రభుత్వం బహుమతులు అందుకున్న చిత్రాలలో 'శారద'కూడా వున్నది ఈ చిత్ర నిర్మాత ఏ. ఎల్. శ్రీనివాసన్. దర్శకుడు: కె. ఎస్. గోపాలకృష్ణన్. ఆయనే రచయితకూడా. ఎన్. ఎస్. రాజేంద్రన్, విజయకుమారి, ముఖ్యపాత్రలు ధరించారు. ఇదే చిత్రాన్ని వారు, (ఏ. యల్. యస్) ప్రస్తుతం హిందీలో భరణీ స్టుడియోస్‌లో నిర్మిస్తున్నారు. మొదటి సెట్టుమీద పని ఇప్పుడే ప్రారంభమైంది. హిందీ చిత్రాన్ని కూడా కె. ఎస్. గోపాలకృష్ణనే డైరెక్టు చేస్తున్నారు మలాసిన్హా, గురుదత్‌లు ముఖ్యపాత్రలు ధరిస్తున్నారు.

ఇదిలావుండగా, ఈ చిత్రాన్నే పి సత్యవారు ("పెళ్ళికానుక" నిర్మాతలు) తెలుగులో నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు ఈ చిత్రాన్ని ఆదుర్తి సుబ్బారావు డైరెక్టు చేస్తారని, ఆత్రేయ వ్రాస్తారనీ, నాగేశ్వరరావు ముఖ్యపాత్ర ధరిస్తారనీ, హైదరాబాదు సారథిలో చిత్ర నిర్మాణం జరుగుతుందనీ తెలుస్తున్నది.

పద్మశ్రీ వారి చిత్రం

"శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం", "వీరి సంపదలు" చిత్ర నిర్మాతలు పద్మశ్రీవారు సాంఘిక చిత్రాన్ని ప్రారంభించబోతున్నారు. కథ సిద్ధమైంది. ఆచార్య ఆత్రేయ సంభాషణలు వ్రాస్తున్నారు. పి. పుల్లయ్య దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నాగేశ్వరరావు నాయక పాత్ర ధరిస్తున్నారు. హైదరాబాద్‌లో చిత్రం నిర్మింపబడుతుంది.

"హరిశ్చంద్ర"

విజయవారు "హరిశ్చంద్ర" నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. స్క్రిప్టువర్కు జరుగుతున్నది. పింగళి నాగేంద్రరావు మాటలూ, పాటలూ వ్రాస్తారని, కె. వి. రెడ్డి దర్శకత్వం వహిస్తారని, ఎన్. టి. రామారావు హరిశ్చంద్ర పాత్ర ధరిస్తారనీ తెలుస్తున్నది. శ్రీ చిత్రంతోపాటే మరొకసాంఘిక చిత్రంకూడా ప్రారంభం కావచ్చునని, డి. వి. నరసరాజు రచన చేస్తున్నారనికూడా తెలుస్తున్నది.

"కర్ణ"

పద్మినీ పిక్చర్స్‌వారు తమిళంలో "ఫస్ట్ మన్ కలర్"లో భారీగా నిర్మిస్తున్న "కర్ణ" చిత్రం పూర్తికావచ్చింది. బి. ఆర్. పంతులు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో యన్. టి. రామారావు, శివాజీ గణేశన్, అశోకన్. దేవర్, సావిత్రి, దేవిక మున్నగువారు నటిస్తున్నారు. ఈ చిత్రం నిర్మాణం పూర్తికాగానే తెలుగులోకి తర్జుమా చేస్తారని డి. వి. నరసరాజు సంభాషణలు వ్రాస్తారనీ తెలుస్తున్నది.

జూపిటర్ వారి కొత్తచిత్రం

చాలాకాలం క్రితం తమిళంలో "మర్మయోగి"అనే చిత్రం వచ్చింది. ఎమ్. జి. రామచంద్రన్ ముఖ్యభూమిక ధరించారు. ఈ చిత్రాన్ని ప్రస్తుతం జూపిటర్‌వారు తెలుగులో నిర్మిస్తున్నారు. బి. ఏ. సుబ్బారావు దర్శకత్వం వహిస్తున్నారు. ఎన్. టి. రామారావు, శాంతారావు, రమణారెడ్డి, బాలకృష్ణ, కృష్ణకుమారి ముఖ్యపాత్రధారులు. మంటపాల వెంగళ దర్శకుడు. ముద్దుకృష్ణ మాటలూ, ఆరుద్ర పాటలూ వ్రాశారు. ఇది జానపద చిత్రం.

"గొల్లభామ"

సరోజాదేవి, రామారావులే జంటగా నటించబోతున్న జానపద చిత్రం శేఖర్ ఫిల్మ్‌వారి "గొల్లభామ" కొన్ని పాటలు పాటలు రికార్డయినవి. త్వరలోనే షూటింగ్ ప్రారంభిస్తారు మాటలు జూనియర్ సముద్రాల, పాటలు నారాయణరెడ్డి వ్రాస్తున్నారు, టి. వి. రాజు సంగీత దర్శకుడు రవికాంత్ ఛాయాగ్రహకుడు. చిత్ర నిర్మాత దర్శకుడు: సోమశేఖరరావు.

* * *

సాధనా వారి "తోబుట్టువులు", బి ఆర్. ప్రొడక్షన్స్‌వారి "పిటలమీద పెళ్లి", ఆర్. ఆర్ పిక్చర్సువారి "మంచి-చెడూ" మొదలైన చిత్రాలు చివర దశలో నిర్మాణంలో వున్నాయి. ఒకటి, రెండు నెలలలోగా ఈ చిత్రాలు విడుదల కావచ్చును.

"ప్రమీలార్జునీయం"

సరోజాదేవి, ఎన్. టి. రామారావు జంటగా నటింపబోతున్న పౌరాణిక చిత్రం సారథివారి "ప్రమీలార్జునీయం". మల్లికార్జునరావు దర్శకత్వం వహించనున్న ఈ చిత్రానికి కథ, మాటలూ; పాటలూ పింగళి నాగేంద్రరావు సిద్ధం చేస్తున్నారు. పూర్తి కాగానే షూటింగ్ ప్రారంభిస్తారు. ఈలోగా కొన్నిపాటల రికార్డింగ్ జరుగుతుంది. పెండ్యాల నాగేశ్వరరావు సంగీత దర్శకుడు

'మంచిరోజులు వస్తాయి'

కౌసల్యావారి "మంచి రోజులువస్తాయి" దాదాపు పూర్తయింది జమున, జగ్గయ్య నాయకీనాయకులు. శ్రీరంజని, గీతాంజలి, రాజశ్రీ, జయలలిత, శాంతారావు రాజనాల, రమణారెడ్డి మొదలైనవారు కూడా తారాగణంలోవున్నారు. పాటలూ, మాటలూ ఆరుద్ర వ్రాశారు. కోదండపాణి సంగీత దర్శకుడు. దర్శకుడు విశ్వనాథ్: (అన్నపూర్ణ సహకారదర్శకుడుకాదు). నిర్మాతలు: భావనారాయణ, బాలకృష్ణ రాజు. ఆగస్టులో విడుదల చెయ్యడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

"భక్త రామదాసు"

వి. నాగయ్య నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్న "భక్త రామదాసు" చిత్రం తొందరలో పూర్తి కాబోతున్నది. నాగయ్య, గుమ్మడి, లింగమూర్తి, సి. ఎస్. ఆర్. రమణారెడ్డి, ఏ. వి. సుబ్బారావు రామశర్మ, సవల సూర్య తంద్రరావు, శీర్ల బ్రహ్మయ్య కన్నాంబ, సూర్యకుమారి, ఋష్యేంద్రమణి (ప్రభావతి మున్నగు వారంతా నటిస్తున్నారు. యడవల్లి, మల్లాది సత్యనారాయణ మాటలు వ్రాశారు. సముద్రాల రాఘవాచార్య పాటలు వ్రాశారు. సంగీతం: ఆశ్వత్థామ, ఛాయా: ప్రసాద్. ఈ చిత్రంలో ఇంకా విశేషాలు ఏమిటంటే - నాగేశ్వరరావు, రామారావు, అంజలీదేవి, రేలంగి, శివాజీ గణేశన్ - "గెస్టు అర్టిస్టులు"గా కనిపిస్తారు. కబీరుకు సంబంధించిన పాటలన్నీ మహమ్మద్ రఫీ పాడారు.

* * *

శంభూ ఫిల్మ్‌వారి "పూజాఫలం" చిత్రం సెప్టెంబర్‌లో పూర్తయి, అక్టోబర్‌లో విడుదల కావచ్చునని తెలుస్తున్నది. సావిత్రి, జమున, నాగేశ్వరరావు, జగ్గయ్య, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి మొదలైన ప్రముఖులంతా నటించిన ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు బి. ఎన్. రెడ్డి డైరెక్టు చేస్తున్నారు.

రాజలక్ష్మీవారి "బందిపోటు"లో రాజనాల, కృష్ణకుమారి

కౌసల్యావారి "మంచిరోజులు వస్తాయి" చిత్రంలో జమున, జగ్గయ్య

అగస్టులో విడుదల కానున్న చిత్రం: "బందిపోటు"

ఆగస్టు మూడవ వారంలోగా రాజలక్ష్మి వారి "బందిపోటు" విడుదల కానున్నది. ఎన్. టి. రామారావు, గుమ్మడి, రమణారెడ్డి రాజనాల, రేలంగి నాగయ్య, మిక్కిలినేని, పంగర వెంకటసుబ్బయ్య, బాలకృష్ణ, రామకోటి, పద్మనూని, కృష్ణకుమారి, ఇవి పరోజ, మీనాకుమారి, గిజ పుష్పవల్లి మొదలైనవారితో తారాగణ. మహారథి మాటలూ, దాశరథి నారాయణరెడ్డి ఆరుద్ర, కొప్పరాజులు పాటలూ వ్రాశారు. మంటపాల వెంగళమూ, రవిశంకర్ వగాయిచ్ ఛాయా గ్రహణమూ నిర్వహిస్తున్నారు. దర్శకుడు: వితలాచార్య ముందర్‌లాల్ సహకారి, దూండి నిర్మాతలు.

రాయల్ స్టుడియోస్‌వారి "దేవసుందరి"లో రాజనాల, జానకి

చిత్ర జ్యోతి

శ్రీ సత్యజిత్ రాయ్ చిత్రాలు

1955 వ సంవత్సరంలో "పథేర్ పాంచాలీ" చిత్రం విదేశీయుల మన్ననలను పొందినప్పటినుంచి నేటివరకు సత్యజిత్ రాయ్ చిత్రాలకు అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో బహుమతులు కోకొల్లలుగా లభిస్తున్నాయి.

1956లో జరిగిన కేన్స్ చలన చిత్రోత్సవాలలో "పథేర్ పాంచాలీ"ని ప్రదర్శించి ఉత్తమ చిత్రం బహుమతిని అందుకొన్నాడు శ్రీ రాయ్.

అతర్వాత ఎడింబరో ఉత్సవాలలో గోల్డెన్ లారెల్ బహుమతి, స్ట్రాట్‌ఫర్డ్, వాంకూవర్, శాన్‌ఫ్రాన్‌సిస్కో చిత్రోత్సవాల బహుమతులు ఆ చిత్రానికి లభించాయి

దానితో పథేర్ పాంచాలీ న్యూయార్క్‌లో 42 వారాలపాటు ప్రదర్శింపబడింది.

ఇక "అపరాజిత" చిత్రానికి 1957 లో వెనిస్ చిత్రోత్సవాల గ్రాండ్ ప్రైజ్, 1959 లో డేవిడ్ ఓ సెల్జనిక్ గోల్డెన్ లారెల్ బహుమతి. గోల్డెన్ లారెల్ ట్రాఫీ 1958 లో శాన్‌ఫ్రాన్‌సిస్కో చిత్రోత్సవాలలో ఉత్తమ దర్శకత్వ బహుమతి లభించాయి.

"అపూర్ సంసార్"కు బ్రిటిష్ ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌వారి సౌథర్ లాండ్ ట్రాఫీ వచ్చింది. స్వదేశంలో దానికి రాష్ట్రపతి సువర్ణ పతకం లభించింది.

1960 లో లండన్‌లో జరిగిన ఉత్సవాలలో ఆ చిత్రానికి ప్రత్యేక బహుమతిని యిచ్చారు.

"జల్సాఘర్"కు అఖిల భారత యోగ్యతా పత్రం లభించింది. మాస్కో అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో దానికి ఉత్తమ సంగీత చిత్రంగా ఎన్నిక చేశారు.

రాయ్ నిర్మించిన "రవీంద్రనాథ టాగోర్" అన్న డాక్యుమెంటరీ చిత్రం స్వదేశంలో రాష్ట్రపతి సువర్ణ పతకాన్ని, విదేశాలలో గోల్డెన్ సెయిర్ (లొకార్నో చలన చిత్రోత్సవాలు) బహుమతిని అందుకొన్నది.

"అభిజాన్" చిత్రానికి అఖిల భారత యోగ్యతా పత్రం లభించింది.

వీటన్నింటికితోడు మెల్బోర్న్ చలన చిత్రోత్సవాలలో "తీన్ కన్యా" చిత్రానికి నిర్దిష్టమైన బహుమతి లభించింది. అంతేకాకుండా ఈ ఏడాది జూన్‌లో జరిగిన బెర్లిన్ చలన చిత్రోత్సవాలలో ఆ చిత్రానికి డేవిడ్-ఓ. సెల్జనిక్ గోల్డెన్ లారెల్ బహుమతి విచ్చారు.

స్వదేశంలోను, విదేశాలలోను ప్రశంసలందుకొన్న చిత్రాలను నిర్మించి భారత భూమికి పేరుప్రఖ్యాతులను తీసికొని వస్తున్న సత్యజిత్ రాయ్ కృషిని గుర్తించిన భారత ప్రభుత్వం 1958 లో ఆయనకు పద్మశ్రీ బిరుదును యిచ్చి గౌరవించింది.

బాలలకు ప్రత్యేక చలన చిత్రాలు

మెరుగు పరచడానికి ప్రభుత్వం చర్యలు

బాలల సినిమాలకు సంబంధించిన ఇతివృత్తాలను ఎంచుకోడంలోనూ, ఆ సినిమాల డిస్ట్రిబ్యూషన్‌లోనూ బాలల సినిమా సంఘాలకు సలహా ఇవ్వడానికి మద్రాసు, ఢిల్లీ, కలకత్తాలలో ప్రాంతీయ సంఘాలు నెలకొల్పాలన్న యోచనను కేంద్ర సమాచార రేడియో మంత్రి డాక్టర్ కేశవాడ గోపాలరెడ్డి బాలల సినిమా సంఘం సర్వసభ్య ప్రత్యేక సమావేశంలో ప్రసంగిస్తూ వెల్లడించారు బాలల సినిమా సంఘం సభ్యులు ఆయా కేంద్రాలలో వి ప్రాంతీయ సంఘాలకు అధ్యక్షత వహించాలని, బాలల సినిమాల విషయంలో ఆసక్తిగల ఇద్దరు ముగ్గురు ఆ సంఘాలలో సభ్యులుగా వుండవచ్చునని ఆయన చెప్పారు.

బాలల తలన చిత్రాల నాణ్యాన్ని పెంపొందించి ఆ సినిమాల ప్రదర్శన, డిస్ట్రిబ్యూషనుల విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించే విధానాలను ఈ సమావేశం చర్చించింది.

దేశంలోని సినిమాహాళ్ళ సంఖ్య జనాభా నిష్పత్తులలో పోలిస్తే చాల తక్కువని ప్రదర్శన కాలం వాణిజ్య సినిమాలకే వినియోగ మవుతున్నందున బాలల చిత్రాల ప్రదర్శనకు థియేటర్లు లభించడంలేదనీ బాలల చిత్రాలకు పెద్దగా డబ్బురాదు కాబట్టి, సినిమా హాలువారు ఉత్సాహం చూపడం లేదనీ, ఈ సంఘం ఇంతవరకూ 16 ఫీచర్ ఫిల్మ్‌లనూ, 15 చిన్న ఫిల్మ్‌లను నిర్మించడం గానీ, డబ్బింగు చేయడంగాని జరిగినదనీ, 1963-64వ సంవత్సరానికి 11 సినిమాలు తయారు చేస్తారనీ ఈ సమావేశానికి తెలియచేయబడింది.

బాలల చిత్రాలను ఆకర్షణీయమైనవి, జనరంజకమైనవిగా చేయాలంటే ఆ చిత్రాలలో

(మిగతా 7 వ కాలంలో)

బి. ఆర్. ఫిలిమ్స్‌వారి "గుమ్రా"లో సునీల్‌దత్, మాలాసిన్హా

అసక్తికరమైన చిత్రం: ★ గుమ్రా ★

అలనాడు వంనవటి ప్రాంతంలో విహరిస్తూన్న సీతాదేవి బంగరు లేడి కావాలని శ్రీరామచంద్రుని కోరుతుంది. శ్రీరాముడు స్వర్ణ హరిణాన్ని పట్టి తేవడానికి వెళ్ళిన కొంతసేపటికి ఆర్తనాదాలు విన్పిస్తాయి.

సీత ఆందోళనతో లక్ష్మణుని వెళ్ళి శ్రీరామచంద్రుని ఆపదనుంచి కాపాడమని కోరతుంది. వదినగారి ఆజ్ఞపై బయల్దేరిన లక్ష్మణుడు రెండడుగులు ముందుకువేసి ఏదో గుర్తుకురావడంతో వెనుదిరిగివచ్చి బాణంతో ఒక గీతను గీస్తాడు.

ఏమిటా రేఖ లక్ష్మణ అని అడుగుతుంది సీత. ఇది ఇలాంటి పరిహర్దగా ఆ రేఖలోపల వున్నంత కాలం గృహిణి ఎట్టి చిక్కులు వుండబోవని, రేఖ మదాటి ఈవలకువస్తే భర్తకూడా ఆమెను రక్షించలేదని లక్ష్మణుడు వివరిస్తాడు.

భారత స్త్రీకి భర్త పరమదైవం. అతనికాదని, సంఘం కట్టుబాట్లను కాలదన్ని ఎచ్చలవిడిగా తిరిగితే మహిళకు ముక్తి వుండదు అలా వ్యవహరించే స్త్రీకి. లక్ష్మణుడు గీసిన రేఖను దాటి ఈవలకు వచ్చిన సీత గతే పడుతుంది.

ఆమెను రక్షించి సన్మార్గంలో పెట్టడానికి భర్త అష్టకష్టాలు పడవలసి వస్తుంది. భర్త నీడలో వున్నంతవరకే భార్యకు భద్రత!

ప్రముఖ హిందీ చిత్ర నిర్మాత, దర్శకుడు బి. ఆర్. చోపా తీసిన "గుమ్రా" చిత్రం ఇలాంటి ఇతివృత్తంలో కూడినదే.

మీనా, రాజేంద్రలు ప్రేమికులు. అయితే మీనా అక్క కమల చనిపోవడంతో బావ అశోకును మీనా వివాహం చేసికొనవలసి వస్తుంది. ప్రేమి చిన వ్యక్తివిగాక వేరొకని పెండ్లి చేసికొన్న మీనా రాజేంద్రవల్ల న్యాయమైన న్యాయాన్ని పొందుకొనలేకపోతుంది. భర్తకు తెలియకుండా అతనితోపాటు కాశ్మీర్ లోయలో ప్రణయ విహారాలను ప్రారంభిస్తుంది.

అయితే లీల అనే యువతి మీనా రాజేంద్రల సంబంధాన్ని పసిగట్టి మీనాను బ్లాక్‌మెయిల్ చేయడం ప్రారంభిస్తుంది.

....పతాక సన్నివేశంలో చిత్రం హిచ్‌కాక్ చిత్రం మాదిరిగా ముగుస్తుంది.

శ్రీ చోపా, పటుతరమైన సాంఘిక యితివృత్తాన్ని తీసికొని, దానిని అడుగడుగునా సస్పెన్స్‌కోసం చిత్రాన్ని మనోరంజకంగా రూపొందించారు.

కట్టుకొన్న భర్తను కాదని ప్రేమించిన వ్యక్తికోసం తహ తహ లాడిపోయిన మీనా పాత్రను చక్కగా రూపొందించారు.

ఆ పాత్రను మాలాసిన్హా కడు సమర్థంగా నిర్వహించింది. ఆమె భర్త అశోక్‌గా అశోక్‌కుమార్, ప్రేమికుడయిన రాజేంద్రగా సునీల్ దత్, లీలగా శశికళ ప్రశంసనీయంగా నటించారు.

ముఖ్యంగా చివరి ఘట్టం ఆసక్తికరంగా వున్నది.

రవి సమకూర్చిన సంగీతం మల్‌హోత్రా ఫొటోగ్రఫీ చిత్రానికి వన్నె తెచ్చాయి.

ఆళభాన్‌స్లే, మహేంద్రకపూర్ పాడిన పాటలు దాదాపు అన్నీ సందర్భానికి రంజకంగా అవకాశాలున్నాయి.

చిత్రాన్ని ఆసక్తిదాయకంగాను, సస్పెన్సుతోను తీయడంలో చోప్రా మరింత సత్తా వ్యక్తం చేశారు.

తక్కని యితివృత్తం, మంచి దర్శకత్వం వీనుల విందయిన సంగీతం, కమనీయమైన కాశ్మీర్ దృశ్యాలగల "గుమ్రా" చిత్రం హిందీ చలనచిత్ర రంగంలో మరొక మైలురాయి.

దీనిని శ్రీ దుర్గాఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నాలలో విడుదల చేస్తున్నారు.

— వి.

"రష్యా, అమెరికాల లక్ష్యాలకు పొత్తు కుదరదు"

ఐనా, అణుయుద్ధ నిషేధం వంటి అంశాలపై అంగీకారం సాధ్యమని హారిమన్ వ్యాఖ్య

వాషింగ్టన్, ఆగస్టు 1—

అణుయుద్ధ నివారణపట్ల అమెరికా, సోవియెట్ యూనియన్‌లు రెండిటికి ఆసక్తి వున్నా, ఉభయ దేశాల లక్ష్యాల మధ్య గల వైరుధ్యాలు తొలగించడానికి వీలులేనివని మాస్కోలో జరిగిన అణ్వస్త్ర పరీక్షల నిషేధం చర్చలలో అమెరికా ప్రతినిధిగా పాల్గొన్న హారిమన్ నిన్న ఇక్కడ చెప్పారు.

నిషేధం మంతటా కమ్యూనిజాన్ని విస్తరింపజేయాలన్న కృతనిశ్చయం విషయంలో స్టాలిన్‌కు, కృశ్చెవ్‌కు మధ్య తనకేమీ తేడా కనిపించలేదని ఆయన అన్నారు

నేషనల్ ప్రెస్ క్లబ్‌వారు ఏర్పాటు చేసిన విందులో హారిమన్ మాట్లాడుతూ, సోవియెట్ యూనియన్‌తో అమెరికా సంబంధాలను గురించి ఎలాంటి భ్రమలను పెట్టుకోవలదన్నారు.

పోతే ఈ ఉభయ దేశాలకు ఆసక్తికరమైన కొన్ని ప్రాంతాలు ఇప్పటికి హారిమన్ చెబుతూ క్యూబానుంచి కృశ్చెవ్ తమ రాకెట్లను ఉపసంహరించుకోవడాన్ని బట్టి ఆయన అణుయుద్ధాన్ని కోరడం లేదని స్పష్టపడుతున్నదన్నారు.

హారిమన్ లోగడ మాస్కోలో అమెరికా రాయబారిగా పనిచేశారు.

ద్వితీయ ప్రపంచ యుద్ధ సమయంలోను, యుద్ధానంతరంకూడా సోవియట్ నాయకులతో సంప్రతింపులు జరపడంలో ఆయనకు చాలా అనుభవం వున్నది.

చైనా — రష్యా విభేదాలను గురించి హారిమన్ ప్రస్తావిస్తూ అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ నాయకత్వం విషయంలో చైనా చాలా కాలంగా బహుశా స్టాలిన్‌కాలం నుంచికూడా సోవియెట్ యూనియన్‌తో పవాల్ చేస్తున్న దన్నారు.

అయితే కమ్యూనిజంకు సంబంధించిన విజ్ఞతకు మాస్కో కేంద్రమని, అందువల్ల చైనా పవాల్‌ను రష్యా ఊహించలేనని చెప్పారు.

అణుయుద్ధాన్ని నివారిస్తూనే ప్రపంచాన్ని కమ్యూనిజంవైపు మళ్లించాలని కృశ్చెవ్ సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ యత్నిస్తున్నదనీ కాగా చైనా ప్రపంచ శాంతికే ముప్పుతీసుకరాగల దేశమని ఆయన వివరించారు.

రష్యాకు, పశ్చిమ రాజ్యాలకు మధ్య ఉద్రిక్తత తగ్గుతున్న కారణంగా చైనా-అమెరికాలో విడుచుకుపడగల అవకాశం వున్నదన్నారు.

ఇండియాకు, ఆగ్నేయాసియాకు చిక్కు పరిస్థితులను కల్పించడం ద్వారా అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందంపట్ల చైనా తన వ్యతిరేకతను చూపగలదా అని ప్రశ్నించగా హారిమన్ సమాధానమిస్తూ, ఆ విషయాన్ని నిర్ధారణ చేయడానికి తగిన సమయం ఇంకా రాలేదన్నారు.

కాని ఇండియా సరిహద్దులో చైనా సేనల సమీకరణను గురించి ఇటీవల వస్తున్న వార్తలను ఆయన పేర్కొన్నారు.

కమ్యూనిస్టు ఉద్యమానికి రామే నాయకులని ప్రపంచానికి చాటాలని వాడ భావిస్తూ వుండవచ్చునని ఆయన అన్నారు.

మాస్కో ఒప్పందం: అమెరికన్ శాస్త్రజ్ఞుల హర్షం

వాషింగ్టన్, ఆగస్టు 1—మాస్కోలో కిందటి వారం జరిగిన అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందాన్ని అమెరికన్ శాస్త్రవేత్తల సమాఖ్య సమర్థించింది.

మనూరు 2500 మంది అమెరికన్ శాస్త్రజ్ఞులకు, ఇంజనీర్లకు సభ్యత్వంగల ఈ సమాఖ్య ఒక ప్రకటనచేస్తూ, అసలు ఎలా టి ఒప్పందం లేకుండా వున్నప్పటి పరిస్థితి బట్టి చూస్తే ఈ ఒప్పందంలో గల చిక్కులు స్వల్పమేనని తెలిపింది.

మైసూరు విద్యామంత్రి శ్రీ ఎస్. ఆర్ కంఠి జూలై 31 వ తేదీన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, బెంగళూరుకు ఫెడరల్ సిటీ యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి వీలుగా ఈ సంవత్సరం అక్టోబరులో ఒక బిల్లును ప్రతిపాదించ వచ్చునని తెలియజేశారని బెంగళూరు వార్త.

తూర్పు పాకిస్తాన్‌లో వైనారిటీల దుస్థితి

పశ్చిమ బెంగాల్‌కు హెచ్చుగా వలస వస్తున్నట్టు వార్త

కలకత్తా ఆగస్టు 1—కిందటి పక్షం రోజులలోపల తూర్పు పాకిస్తాన్ నుంచి మూడు వందల మందికైగా ఎట్టి ప్రయాణపు అనుమతి పత్రాలు లేకుండా పశ్చిమ బెంగాల్‌లోని 24 పరగణాల జిల్లాలో ప్రవేశించారని పోలీసువర్గాలు తెలియజేశాయి.

తూర్పు పాకిస్తాన్‌లో మైనారిటీ వర్గానికి రక్షణలేని కారణంగా ఎక్కువమంది వలస వస్తున్నారని ఈ వర్గాలు పేర్కొన్నాయి.

తూర్పు పాకిస్తాన్ నుంచి ముస్లింలు కూడా విశేషంగా పశ్చిమ బెంగాల్‌కు వలస వస్తున్నారని ఈ వర్గాలు వెల్లడించాయి.

కాశ్మీర్ సమస్య

సమితి జనరల్ అసెంబ్లీకి నివేదించాలని పాకిస్తాన్ యోచన

రావల్పిండి, ఆగస్టు 1—ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య మంత్రుల స్థాయి చర్చలు విఫలమైనప్పటి నుంచి కాశ్మీర్ సమస్యను గౌరవప్రదంగా పరిష్కరించుకోవడానికి కోడ్వడే పెక్కు కర్యలనుగురించి పాకిస్తాన్ పరిశీలిస్తున్నట్టు విదేశాంగ మంత్రి భుట్టో నిన్న నేషనల్ అసెంబ్లీలో చెప్పారు.

ఐక్యరాజ్య సమితికి జనరల్ అసెంబ్లీ ఈ వివాదాన్ని నివేదించడం వీటిలో ఒకటన్నారు.

కిందటి సంవత్సరం జూన్ నెలలో భద్రతా మండలి సమావేశంలో సోవియెట్ యూనియన్ కాశ్మీర్‌పై తీర్మానాన్ని వీటో చేసిన తర్వాత జనరల్ అసెంబ్లీకి దీని నివేదించాలని సంకల్పించినట్టు ఆయన చెప్పారు.

ఫిలిం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా

కావలెను

ఒక ప్రొజెక్షన్ - రూమ్ ఆపరేటర్: జీతం: రు 290-10-290-15-320 మరియు మామూలు అలవెన్సులు. అవసరమైన అర్హతలు: (1)గుర్తింపబడిన యూనివర్శిటీమెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైనది (2) సినిమాప్రొజెక్షన్‌లో డిప్లొమా లేదా సర్టిఫికెట్ లేదా కాంపిటెంట్ అధికారినుంచిపొందిన లైసెన్సు (3)ఒకవాణిజ్య, లేదా ప్రభుత్వ సంస్థలో ప్రొజెక్షన్ రూమ్ ఆపరేటర్‌గా కనీసం ఐదేండ్ల అనుభవం. వయస్సు: 23-30 మధ్య. షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు మరియు ఉద్యోగాలనుంచి తొలగింపబడిన ప్రభుత్వోద్యోగులు మరియు మాజీసైనికవ్యక్తులకు నిబంధనల ప్రకారం వయో పరిమితి ఐదేండ్లు సడలింపబడును. అభ్యర్థులు స్వంత ఖర్చులతో పూనాలో పరీక్షకు, మరియు ఇంటర్వ్యూకు స్వల్ప వ్యవధి నోటీసుతో హాజరు కావలసి వుంటుంది. కేంద్రం, లేదా రాష్ట్రం ప్రభుత్వం లేదా స్వీయాధికారంగల ప్రభుత్వ కార్యాలయాలలో పని చేస్తున్న అభ్యర్థులు పై అధికారులద్వారా దరఖాస్తు చేయాలి. మధ్యంతర వివాంజలు బాతలు చేయబడవు. యోగ్యులుగా ఎంపికబడిన అభ్యర్థులకు, ఇంటర్వ్యూకు పిలువబడనివారికి ఎట్టి సమాధానములు ఇవ్వబడవు. కింద ఇవ్వబడిన ప్రోఫార్మా ప్రకారం దరఖాస్తులు ది ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఫిలిం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఛప్లంకర్ రోడ్, పూనా-4 వారికి దినా 16-8-63 నాటికి చేరునట్టుగా పంపాలి.

(1) పూర్తి పేరు (పెద్ద అక్షరాలలో ఇంటిపేరుతోసహా గీత గీయాలి) (2) ప్రస్తుత చిరునామా. (3) జనన తేది. (4) విద్యార్హతలు. (5) పూర్వానుభవం. (6) ప్రస్తుత ఉద్యోగం వివరాలు (అందే యజమానిపేరు, చేస్తున్న ఉద్యోగం, రాబడుతున్న జీతం వగైరా) (7) షెడ్యూలు కులం లేదా షెడ

చైనా సేనల కేంద్రీకరణపట్ల ఇండియా ఆందోళన

పెకింగ్ దృష్టికి తీసికొని వచ్చినట్లు వార్త

సరిహద్దు పరిస్థితిలో ఎట్టి మార్పు లేదని విదేశాంగ శాఖ ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, జులై — 31

ఉత్తర సరిహద్దు పొడవునా చైనీస్ సైనికుల దళా కేంద్రీకరణపట్ల ఇండియా తన ఆందోళనను పెకింగ్ దృష్టికి తీసికొని వచ్చింది.

నేఫాలో చైనీయులు తిరిగి దురాక్రమణ జరపలేదని భారత విదేశాంగ శాఖ నేడు ప్రకటించింది.

భారత ప్రభుత్వం ఆందోళనను న్యూఢిల్లీలోని చైనీస్ దౌత్య ప్రతినిధి దృష్టికి తీసికొనిపోగా, దానిపై ఆయన ఇండియా విదేశాంగ శాఖ అధికారులను కలసుకొన్నారు.

విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ, నేఫాలోకి చైనీయులు చొచ్చుకొని రాలేదని చెప్పారు.

సరిహద్దు పరిస్థితిలో ఎట్టిమార్పులేదనీ చైనాసేనల కేంద్రీకరణ కొనసాగుతున్నదనీ ఆయన తెలియజేశారు.

చైనాకు నౌకాస్థావరాన్ని కల్పించడానికి సింహళం అంగీకరించినట్టు భారతీయ పత్రికలలో వచ్చిన వార్త పరిశీలనీయమే. ఇండియా సరిహద్దులలో చైనా సేనల సమీకరణ వార్తలుకూడ సత్య దూరమని పెకింగ్‌లోని సింహళ రాయబారి శ్రీ ఎ. బి. పెరీరా చేసిన ప్రకటనపై విదేశాంగ శాఖ ప్రతినిధి వ్యాఖ్యానిస్తూ, సరిహద్దులతో సంబంధం వున్న వారికే అక్కడి ఏమి జరుగుతున్నదో తెలుస్తుందని అన్నారు.

భారతీయులు సరిహద్దును తిల్లంఘించినట్లు ఆరోపిస్తూ చైనా ప్రచిన లేఖ ఇటీవలే ఢిల్లీ చేరినదని ఆయన దురువరించారు.

ఇలావుండగా బ్రిటిష్ హైకమిషనర్ నేడు ఇండియా విదేశవ్యవహారాలమంత్రి శ్రీ దినేష్ సింగ్‌ను కలుసుకొని చర్చలు జరిపారు.

ప్రధాని నెహ్రూతో శ్రీ చాలిహా భేటీ

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా నేడు ప్రధాని నెహ్రూను కలుసుకొని చైనా, పాకిస్తాన్ సరిహద్దులలో పరిస్థితిని గురించి తెలియజేశారు.

శ్రీ చాలిహా హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్, ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా, ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, రక్షణ కార్యదర్శి శ్రీ ఎన్. ఎన్. వోరా, రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. రావు, మంత్రివర్గ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ఖేరాలు కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

భూటాన్ ప్రధాని న్యూఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, జులై 31—భూటాన్ ప్రధాని జిగ్మదోర్జీ నేడిక్కడకు వచ్చారు. ఆయన నేటి సాయంత్రం విదేశాంగ వ్యవహారాలశాఖ స్టేట్ మంత్రి జి శ్రీమతి లక్ష్మీమీనన్‌ను కలుసుకొన్నారు.

ప్రధాని శ్రీదోర్జీ భారతీయ అధికారులతో భూటాన్ అభివృద్ధి ప్రణాళికలను గురించి, ఉత్తర సరిహద్దులలో చైనా సేనల కేంద్రీకరణవల్ల ఉత్పన్నమైన పరిస్థితిని గురించి చర్చించగలరని తెలుస్తున్నది.

న్యూయార్క్ కొటేషన్

న్యూయార్క్, జులై 31—

ఓపెనింగ్ ...	32.85
క్లోజింగ్ ...	32.94

రోదసి యాత్రకు జర్నలిస్టు

మాస్కో, జులై 31— సోవియెట్ యూనియన్ ఈ సారి జర్నలిస్టును రోదసీలోకి పంపనున్నదని రష్యా రక్షణ శాఖ పత్రిక "రెడ్ స్టార్" నేడు వెల్లడించింది.

మధ్య ఆసియాలోని బైకనూర్‌లోని సోవియెట్ రోదసీ యాత్రా కేంద్రం నుంచి లెఫ్టినెంట్ - కర్నల్ ఎం. మెల్నికోవ్ ఈ వార్తను పంపించారు.

విమాన ప్రయాణాలలో కంటే అతి సౌఖ్యవంతమైన పరిస్థితులలో జర్నలిస్టును రోదసిలోకి పంపాలనుకున్నామనీ, అలా పంపే రోజు ఆసన్నమైనదనీ ఆయన అన్నారు.

రెండు చైనాల సిద్ధాంతాన్ని ఢిల్లీ ప్రోత్సహిస్తున్నదట

పెకింగ్ ఆరోపణ

హాంగ్‌కాంగ్, జులై 31— చైనా ప్రజారిపబ్లిక్‌ను గుర్తించినట్లు ప్రకటించిన భారత ప్రభుత్వం ఇప్పుడు దాని విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని చైనా ఆరోపించినట్టు గతరాత్రి వచ్చిన వార్తాసంస్థ తెలియజేసింది.

రెండు చైనాలను సృష్టించాలన్న అమెరికా కుట్రకు ఇండియా బాహాటంగా తోడ్పడుతున్నదని ఆరోపిస్తూ పెకింగ్‌లోని భారత దౌత్య కార్యాలయానికి చైనా విదేశాంగశాఖ పరిషత్ తెలియజేసిందని ఆ వార్తా సంస్థ పేర్కొన్నది.

తైవాన్‌కు చెందిన దౌత్య ప్రతినిధి వర్గానికి ప్రధాని నెహ్రూ జులై 19 వ తేదీన అధికార రీత్యా స్వాగత మిచ్చారని ఆ పరిషత్ లేఖలో చైనా ఆరోపించింది.

ఇండియా చైనా వ్యతిరేక విధానాలను తీవ్రతరం చేస్తూ దాలాయ్ లామాకు నన్నిహిత మౌతున్నదని ఆ పరిషత్ లేఖలో పెకింగ్ ఆరోపించింది.

నిర్బంధ ఎన్. సి. సి. శిక్షణ పథకం

14 వ తేదీన ప్రధాని నెహ్రూచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జులై 31—నిర్బంధ ఎన్. సి. సి. సైనిక శిక్షణ పథకానికి ప్రధాని ఆగస్టు 15 వ తేదీన ప్రారంభోత్సవం జరుపుతారు

ఈ పథకం 15 వ తేదీ నుంచి అమలులోనికి వస్తుంది.

ఈ సందర్భంలో దేశం మొత్తంమీద రెండువేల కేంద్రాలలో 12 లక్షలమందికి పైగా విద్యార్థులు విన్యాసాలు జరుపుతారు ఢిల్లీలో జరిగే ఈ విన్యాసాలకు ప్రధాని అధ్యక్షత వహిస్తారు. ఈ పథకం లాంఛనంగా ప్రారంభమైనట్లు ఆయన ప్రకటిస్తారు ఈ విన్యాసాల సందర్భంలో కేడెట్స్ ప్రదర్శనాలు చేస్తారు.

క్వారీ కూలి నలుగురి దుర్మరణం

విశాఖపట్నం సమీపంలో విషాద సంఘటన

హైదరాబాద్, జులై 31— విశాఖపట్నానికి దక్షిణంగా వున్న జమ్మికొండవద్ద 20 అడుగుల లోతుగల క్వారీ కూలిపోయిన ఫలితంగా నలుగురు వ్యక్తులు దాని క్రింద పడినంగా సమాధి అయ్యారనీ, మరి యిద్దరకు గాయాలు తగిలినవనీ నేడిక్కడకు చేరిన వార్తలు తెలియజేస్తున్నవి.

కొమ్మిది మంది కార్మికులు త్రిస్వాకాలు జరుపుతున్న సమయంలో గత ఆదివారం నాడు ఈ దుర్ఘటన జరిగింది

మాస్కో ఒప్పందంపై ఆగస్టు 5 వ తేదీన సంతకాలు

శుక్రవారం రాత్రి డీన్ రస్క్ రష్యా పయనం

వాషింగ్టన్, జులై 31—అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందంపై మాస్కోలో ఆగస్టు 5వ తేదీన సంతకాలు జరుగుతాయనే డిక్కడ అధికార వర్గాలవారు వెల్లడించారు.

అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ శుక్రవారం రాత్రి ఒక ఉన్నత స్థాయి ప్రతినిధి వర్గంతో మాస్కో బయలుదేరగలరని వైట్‌హౌస్ నుంచి నేడొక ప్రకటన వెలువడింది.

మాస్కో ఒడంబడికపై సంతకం చేసే నిమిత్తం బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హోం శనివారంనాడు విమానంలో మాస్కో బయలుదేరగలరని లండన్‌లో విదేశాంగ శాఖ తెలియజేసింది.

ఒప్పందంపై అమెరికా, బ్రిటన్, సోవియెట్ యూనియన్ విదేశాంగ మంత్రులు సోమవారంనాడు సంతకాలు చేయగలరని అధికార వర్గాలవారు తెలియజేశారు.

శ్రీమనూభాయ్ షా రంగూన్ రాక

రంగూన్, జులై 31— ఇండియా అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ మనూభాయ్ షా బర్మాలో అయిదు రోజులపాటు సుహృద్భావ పర్యటన జరిపే నిమిత్తం నేడిక్కడకు వచ్చారు.

బర్మాలోని ఇండియా రాయబారి శ్రీ ఆర్. ఎస్. మణి బర్మా వాణిజ్య అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ చిట్‌మియాంగ్‌లు ఆయనకి స్వాగతమిచ్చారు.

ఆయన ఇక్కడున్న కాలంలో జనరల్ నెవిన్ ప్రభృతులను కలుసుకొంటారు.

రాష్ట్ర అసెంబ్లీలో సభాహక్కుల తీర్మానం ప్రతిపాదన

హైదరాబాద్, ఆగస్టు 1— పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం సబ్ కలెక్టర్ ప్రవర్తనపై నిన్న అసెంబ్లీలో శ్రీ వి. సత్యనారాయణ (పి. డి. ఎల్. ఎఫ్) సభాహక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించినపుడు దానిపై రూలింగ్ తదనంతర ఇవ్వగలనని స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి ప్రకటించారు.

కొన్ని భూములపై జరిమానాలు విధించిన విషయంపై విజ్ఞప్తి చేయడానికి శాసన సభ్యులు సబ్ కలెక్టర్ వద్దకు వెళ్ళినవి, ఆ అధికారి దురుసుగా ప్రవర్తించారని, శాసన సభ్యులు తనను కలుసుకొన్నప్పుడు ప్రత్యేక విషయమేమీ తెలపబోనని సబ్ కలెక్టర్ అన్నారని శ్రీ సత్యనారాయణ ఫిర్యాదు చేశారు.

రైతులు, తదితరుల సమక్షంలో శాసన సభ్యుల పట్ల తీవ్ర ధోరణిలో ఆ అధికారి మాట్లాడారని, ఇది శాసన సభ్యులందరికి అమర్యాదకరమని, దీనిపై సభాహక్కుల తీర్మానం లేవదీయాలని తాను కోరుతున్నానని ఆయన అన్నారు.

దానిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ శాసన సభ్యుల అభిప్రాయాలను వినడం అధికారుల విధి అని అన్నారు.

ప్రజా ప్రతినిధులపట్ల గౌరవం ప్రదర్శించవలసిందిగా తాను అధికారులను ఆదేశించగలనని ఆయన చెప్పారు.

తాను ఈ విషయాన్ని పరిశీలించి తరువాత రూలింగ్ ఇవ్వగలనని స్పీకరు పేర్కొన్నారు.

పాకిస్తాన్‌చే జెట్ విమానాల సేకరణ

శ్రీనగర్, ఆగస్టు 1— అజాద్ కాశ్మీర్‌లోని సాయుధ దళాల వైమానిక విభాగాన్ని పటిష్ఠం చేయడం కోసమై పాకిస్తాన్ మొదటి సారిగా జెట్ ఫైటర్ విమానాలను సేకరించినట్టు యుద్ధ పరిమాణ శ్రేణిపద్ధగల విశ్వసనీయవర్గాలద్వారా తెలియవచ్చింది.

ఇటాలియన్ జెట్ విమానాలను పాకిస్తాన్ సేకరించినట్టుకూడా ఈ వార్తలు తెలుపుతున్నవి. ఇంతకుమించి వివరాలు వెల్లడి కాలేదు.



కిర్నూలులో ప్రధాని నెహ్రూకు పౌర సన్మానం చేసిన సందర్భంలో పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య ప్రధానికి సన్మాన పత్రాన్ని సమర్పిస్తున్న దృశ్యం

ప్రజలలో అసమానత్వం తొలగించాలని హైదరాబాద్ సభలో డాక్టర్ రాధాకృష్ణన్ విజ్ఞప్తి

రాష్ట్రపతిచే "రవీంద్ర నాటికలు" ఆవిష్కరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 31—

ప్రజలలోని అసమానత్వాలను తొలగించి, విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలని రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

కేంద్ర రేడియో సమాచార శాఖ మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి తెలుగులోకి అనువదించిన "రవీంద్రుని నాటికలను" డాక్టర్ రాధాకృష్ణన్, రవీంద్ర భారతిలో జరిగిన ఒక సభలో ఆవిష్కరిస్తూ, మహోన్నతకరించిన వ్యక్తిత్వం నిర్మాణానికి టాగోర్ చూపిన బాటను ప్రజలు అనుసరించాలని చెప్పారు.

టాగోర్‌కు నిశ్చయంగా మతంపట్ల విశ్వాసం వున్నదని అయితే మతం పేరిట ప్రజలు హింసపాలు కావడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకిస్తారని రాష్ట్రపతి అన్నారు

వంతోషానికి నిలయమైన శాంతివిశేషన్‌లో విశ్వమానవ సౌభ్రాతృత్వం మనుతున్నదని. నేటి కాలంలో టాగోర్ వందేళ్ళకి ఎంతో విలువవున్నదని ఆయన చెప్పారు

అంతకుముందు "రవీంద్రుని నాటికలను" పరిచయించిన జనతావబ్లికేషన్స్ అధినేత శ్రీ ఎ. రవీంద్రనాథ్ రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీసంజీవరెడ్డి, ప్రణాళిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి గార్లు రవీంద్ర భారతి వద్ద రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు స్వాగతం చెప్పి లోపలికి తీసికొని వచ్చారు.

తెలుగులో పరిపాలన వ్యవహారాలు

20 శాఖలలో నిర్వహిస్తున్నట్టు ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 1—రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోను తాలూకా స్థాయిలో 20 శాఖలలో తెలుగును పరిపాలన వ్యవహారాలకు ఉపయోగిస్తున్నామని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు అసెంబ్లీలో చెప్పారు

ఇతర శాఖలలోను, ఇతర స్థాయిలలోను తెలుగును వ్యవహార భాషగా ప్రవేశపెట్టడానికి కాల నిర్ణయం లేదనీ, సమర్థత దెబ్బతినకుండా దశలవారీగా దానిని ప్రవేశపెట్టడమే ప్రభుత్వం ఉద్దేశమని ఆయన వివరించారు.

ద్రవిడ మున్నేత్ర కజగం ప్రధాన కార్యదర్శి శ్రీ సి. ఎన్. అన్నాదురై జులై 28వ తేదీన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఉత్తర సరిహద్దులలో పరిస్థితి మరింత విషమించిన పక్షంలో తమ పార్టీ తలపెట్టిన హిందీ వ్యతిరేకోద్యమాన్ని వాయిదా వెయ్యగలమని చెప్పినట్టు మద్రాసు వార్త.

"ఆహారధాన్యాల ధరలను గురించి ఆందోళన అనవసరం"

కందిపప్పు, మిర్చి తప్ప మిగిలినవాటి ధరలు పెరగలేదని శ్రీ బలరామరెడ్డి ప్రకటన

చిల్లర వర్తకులు సహకరిస్తే చక్కెర కొరత తీరగలదని అసెంబ్లీలో వ్యవసాయ మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 31—

రాష్ట్రంలో ఆహారధాన్యాల ధరలు అంతగా పెరగలేదని వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి నేటి సాయంకాలం అసెంబ్లీలో చెప్పారు.

దరల పెరుగుదల - చక్కెర కొరతపై రెండు గంటల సేపు జరిగిన చర్చకు ఆయన సమాధానమిస్తూ గత ఏడాది పరిస్థితితో పోల్చి చూసినట్లయితే ఈ ఏడాది ఆహార ధాన్యాల ధరలు పెరగలేదని అన్నారు.

అంతేకాకుండా కొలది నెలల క్రితం ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టినవనీ, గత 15 రోజులలో కొంచెం పెరుగుదల కన్పించినదనీ, తిరిగి అది తగ్గిపోయినదని ఆయన వివరించారు.

ఆహార ధాన్యాల విషయంలో శ్వింటాలుకు రూపాయన్నర మాత్రం ధర పెరిగి వుంటుందనీ, చౌక దుకాణాలలో బియ్యానికి గిరాకీ లేదనీ వార్తలు వస్తున్నవనీ ఆయన చెప్పారు

అందువల్ల ఆందోళన పడవలసిన అవసరమే లేదని ఆయన అన్నారు.

కందిపప్పు, మిర్చి ధరలలో కొంత పెరుగుదల తప్ప, మిగిలిన ఆహార ధాన్యాల ధరలు మామూలుగానే వున్నవని ఆయన చెప్పారు.

ధాన్యాన్ని మిల్లర్లవద్ద నుంచికాక పరోక్షంగా రైతులనుంచి సేకరించాలన్న సూచనను ఆయన తిరస్కరిస్తూ, ఇటువంటి చర్య అసాధ్యమనీ, యోగ్యంకాదనీ తెలియజేశారు.

"చక్కెర కొరతకు వర్తకులే కారణం"

చక్కెరకొరతను గురించి ప్రస్తావిస్తూ ప్రస్తుత పరిస్థితికి వర్తకులే కారణమని ఆయన పేర్కొన్నారు.

గత సంవత్సరం మూడున్నర లక్షల టన్నుల చక్కెరను విదేశాలకు ఎగుమతి చేసినప్పటికి దేశంలో కొరత ఏర్పడలేదనీ ప్రస్తుతపు కొరత పూర్తిగా కృత్రిమమైనదనీ, వాణిజ్య వర్గాలు సక్రమంగా వ్యవహరించడం లేదనీ ఆయన వివరించారు.

దీనివల్ల ప్రభుత్వం కంట్రోలును విధించవలసి వచ్చినదనీ, అయినప్పటికి చక్కెరను ఎప్పుడూ విని యోగించని వ్యక్తులు కూడా క్యూలలో నిలబడి హెచ్చుమొత్తంలో చక్కెరను కొనుగోలు చేస్తున్నారని ఆయన అన్నారు.

ఈ పద్ధతిని నిరోధించే నిమిత్తం కార్డు పద్ధతిని ప్రవేశపెట్టడం జరిగినదని ఆయన చెప్పారు

చిల్లర వర్తకులు ప్రభుత్వంతో సహకరించిన పక్షంలో ప్రస్తుతపు చక్కెర కొరతను నివారించవచ్చునని, దూర ప్రాంతాలకు తరలించే బదులు, చుట్టుపక్కల ప్రాంతాలకు చక్కెరను సప్లయి చేయవలసిందిగా ఫ్యాక్టరీల వారిని ఆదేశించామని ఆయన అన్నారు.

ప్రస్తుతపు నెలవారి చక్కెర కోటా (8000 టన్నులు) ను మరొక 800 టన్నులను పెంచవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరినదని ఆయన తెలియజేశారు.

బెల్లం ధరల పెరుగుదలను గురించి ఆయన ప్రస్తావిస్తూ, దాని నిరోధానికి ప్రభుత్వం లైసెన్సింగ్ విధానాన్ని ప్రవేశపెట్టినదని అన్నారు.

మంత్రి ప్రసంగం తర్వాత పద్య నిరవధికంగా వాయిదా పడింది.

అంతకుముందు జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులలో ఒక కాంగ్రెస్ సభ్యుడు తప్ప మిగిలిన వారందరూ ధరలు పెరిగిపోతున్నవని వాటిని అరికట్టడానికి తగు చర్యలను తీసికొనాలని విజ్ఞప్తి చేశారు.

సామాన్య మానవుడు తన నిత్యావసరాలను తీర్చుకొనడానికి వీలు లేని విధంగా ధరలు పెరిగిపోయినవనీ, ఈ పెరుగుదల గత ఏడాదికంటే 11 రెట్లు ఎక్కువవున్నదనీ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

నిజాం చక్కెర మిల్లులో తగినన్ని విత్తులు వున్నప్పటికి గ్రామీణ ప్రాంతాలలో చక్కెరకు కొరతగా వున్నదని శ్రీ వెల్లాకి విశ్వేశ్వరరావు చెప్పారు.

చెరకు రైతులకు నిజాంచక్కెర మిల్లు ఎదురులను సప్లయిచేయడంలేదని శ్రీ ఎం. రామగోపాలరెడ్డి ఫిర్యాదు చేశారు.

గ్రామీణ ప్రాంతాలలో చక్కెర బ్లాక్ మార్కెటింగ్ జరుగుతున్నదని శ్రీ ఎన్. సుబ్బారెడ్డి అన్నారు.

ప్రభుత్వ విధానంలోనే ఏదో తప్పు వున్నదని శ్రీ వి. త్రిశూన్ద చెప్పారు.

చక్కెర రేషనింగ్‌వల్ల శ్రీ గౌతు లచ్చన్న తన వ్యతిరేకతను తెలియజేశారు

శ్రీ కొత్తూరు సీతయ్య గుప్త మాట్లాడుతూ కందిపప్పు, తప్ప మిగిలిన ఆహారధాన్యాల ధరలు పెరగలేదని చెప్పారు.

శ్రీయుతులు జి. సూర్యనారాయణ, సి. డి. నాయుడు, సి. బాలిరెడ్డి, టి. బాలకృష్ణ ప్రభృతులు కూడా ప్రసంగించారు.

చిలకలూరిపేట నీటి సరఫరా పథకం

ప్రాథమిక పరిశీలన జరిగినట్టు మంత్రి ప్రకటన

హైదరాబాద్, జులై 31 — గుంటూరు జిల్లాలోని చిలకలూరిపేట మేజర్ పంచాయతీ నీటి సరఫరా పథకాన్ని గురించి ప్రాథమిక పరిశీలన జరిగినదని ప్రణాళిక, పంచాయతీరాజ్ శాఖామంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడు అసెంబ్లీలో చెప్పారు.

శ్రీ సి. రామయ్య చౌదరి ప్రతిపాదించిన కాలింగ అటెన్షన్ తీర్మానానికి శ్రీ చెన్నారెడ్డి సమాధానమిస్తూ పర్యాప్త, నిర్వహణకు సరిపడే రూపాయలను చెల్లించడానికి సంసిద్ధత అంగీకరించిందని చెప్పారు.

శ్రీ బలవంతరాయ్ మెహతా అధ్యక్షతన భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంచినీటి సరఫరా సమస్యల పరిశీలన సంఘం ఇటీవల హైదరాబాద్ వచ్చి రాష్ట్ర ప్రభుత్వాధికారులతో చర్చలు జరిపినదని ఆయన చెప్పారు.

కొన్ని గ్రామాలలో మంచి నీటి సప్లయి పథకాలను అమలు జరిపే నిమిత్త తొమ్మిది కోట్ల రూపాయలను మంజూరు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిపై కేంద్రం త్వరలోనే ఒక నిర్ణయాన్ని తీసికొనగలదని తాను ఆశిస్తున్నానని ఆయన చెప్పారు.

కృష్ణా - గోదావరి జిల్లాల సంపేటి

తమకు న్యాయం జరుగగలదని ఆశిస్తున్నట్టు శ్రీ కన్నంవార్ ప్రకటన

న్యూఢిల్లీ, జులై 31— కృష్ణా - గోదావరి జిల్లాల సంపేటిలో మహారాష్ట్ర, మైసూరులకు న్యాయం జరుగగలదని తాను ఆశిస్తున్నానని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం. ఎస్. కన్నంవార్ నేడిక్కడ అన్నారు.

శ్రీ కన్నంవార్, రాష్ట్ర నీటి పారుదల మంత్రి శ్రీ శంకర్‌రావు చవాన్‌లు నిన్న ప్రధాని నెహ్రూను కలుసుకొని కృష్ణా, గోదావరి నదీజలాల సమస్యను పునఃపరిశీలించి న్యాయాన్ని చేకూర్చాలని కోరారు. వారు ఈ సందర్భంలోనే కేంద్ర నీటి పారుదల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావును కూడా కలుసుకొన్నారు.

అసెంబ్లీ సమావేశం వాయిదా

హైదరాబాద్, జులై 31— ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశం నేటి సాయంకాలం నిరవధికంగా వాయిదా పడింది.

గత వారం రోజుగా జరిగిన అసెంబ్లీ సమావేశంలో సాధారణ అమ్మకం పన్ను సవరణ బిల్లును, వ్యవసాయేతర భూములపై పన్ను విధింపు బిల్లును, మరికొన్ని చిన్న బిల్లులను ఆమోదించారు

లారీ ప్రమాదంలో బాలుని మృతి

మంగళగిరి సమీపంలో దుస్సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, జులై 31 — మంగళగిరి విజయవాడ రోడ్డులో డాల్డా కంపెనీ సమీపంలో నేడు లారీ క్రిందపడి 14 సంవత్సరాల బాలుడు దుర్మరణం పాలయ్యాడు.

తాడేపల్లి పోలీసువారు సందర్శించి ఆ బాలుని మృతదేహాన్ని పరీక్షకు మంగళగిరి ఆసుపత్రికి పంపారు.

లారీ డ్రైవర్ లారీతో పరారైనట్టు తెలుస్తున్నది.

మలేసియా సమాఖ్య వాయిదా సంభవమా?

ఈ థాంట్ కోరిన పక్షంలో మలయా ప్రధాని ఇందుకు అంగీకరించవచ్చునట

బ్రిటిష్ బోర్నియోపై సమితి చేసే నిర్ణయాన్ని పరిశీలించగలమని టుంకూ ప్రకటన

మలేసియా, జులై 31—

బ్రిటిష్ బోర్నియో ప్రజలకు స్వయం నిర్ణయాధికారాన్ని యిచ్చే సమస్యపై ఐక్యరాజ్య సమితిచేసే నిర్ణయాన్ని పరిశీలించడానికి తాము సిద్ధంగావున్నామని మలయా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ నేటి రాత్రి ఇక్కడ ప్రకటించారు.

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ మలేసియా సమాఖ్య ఏర్పాటును వాయిదా వేయాలని కోరిన పక్షంలో టుంకూ అందుకు అంగీకరించగలరని ఇక్కడ వదంతులు బయల్దేరినవి.

మలయా, సింగపూర్, బ్రిటిష్ బోర్నియోలతో ఆగస్టు 31 వ తేదీన మలేసియా సమాఖ్య ఏర్పరితీరవలసినదేనని శ్రీ రహమాన్ ఇప్పటి వరకు చెబుతూ వచ్చారు. ఇండోనేసియా వాటిస్తున్నట్టుగా సమితి రిపోర్టు అనవసరమని కూడా ఆయన అంటున్నారు.

బోర్నియో ప్రజల అభిప్రాయాన్ని తెలిసికొనడానికి ఎంతకాలం పడుతుందో తెలియజేయవలసిందిగా మనిలా శిఖరాగ్ర సభ సభ్యులు ఉథాంట్‌కు కేబుల్‌ను పంపినట్టు తెలుస్తున్నది.

బోర్నియో ప్రజల ఇష్టాఇష్టాలను తెలిసికొనడానికి ఆరు వారాలు పట్టవచ్చునని అందువల్ల మలేసియా సమాఖ్య ప్రతిపాదనలాలా తక్కువ కాలమే వాయిదా పడవచ్చునని అంచనా వేస్తున్నారు.

మలేసియా సమాఖ్య ఏర్పాటుకు వాయిదా వేయాలన్న ఇండోనేసియా వత్తిడికి టుంకూ లొంగిపోయినప్పటికి, దానిపై వ్యాఖ్యానించడానికి జకర్తా ప్రతినిధివర్గం నేటి రాత్రి నిరాకరించింది.

బోర్నియో ప్రజల స్వయం నిర్ణయాధికారంపై ఉథాంట్ తీసికొనదగు చర్యలను గురించి శిఖరాగ్రసభ నిపారసులను చేయడానికి మలయా అంగీకరించినట్టు ఒక ప్రకటన వెలువడింది

మలయా, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్‌ల మధ్య మలేసియా సమాఖ్య ప్రతిపాదనపై జరుగుతున్న శిఖరాగ్ర సమావేశం రేపు మధ్యాహ్నంవరకు వాయిదా పడింది

జకర్తా రక్షణకు చర్యలు

ఇదిలా వుండగా మలేసియా సమాఖ్య సమస్య విషయంలో విమానదాడులు జరిగినట్టయితే ఇటీవలి నుంచి జకర్తాను రక్షించడానికి 64 శతఘ్నులు, రాడార్ పరికరాలుగల మూడు విమాన విధ్వంసక యంత్రాలను అమర్చినట్టు సైనికాధికారులు నేడు ప్రకటించారు.

పెత్తందారు

"పోర్చుగల్‌కు ఆయుధాలు సరఫరాను నిషేధించండి"

సభ్య రాజ్యాలకు భద్రతాసంఘం అభ్యర్థన

న్యూయార్క్, జులై 31

ఆఫ్రికన్ వలసలలో జాతీయోద్యమాలను అణచివేయడానికి వినియోగించే ఆయుధాలను పోర్చుగల్‌కు సరఫరా చేయరాదని భద్రతాసంఘం నేడు సభ్యరాజ్యాలన్నింటినీ కోరింది.

ఈ మేరకు భద్రతా సంఘం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానంపై జరిగిన ఓటింగులో బ్రిటన్, అమెరికా ప్రాన్సులు పాల్గొనలేదు.

మిగిలిన ఎనిమిది రాజ్యాల ప్రతినిధులు తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశారు.

తన ఆఫ్రికన్ వలసలకు స్వాతంత్ర్యమివ్వడానికి పోర్చుగల్ చర్యలు తీసుకొనాలని కూడా భద్రతా సంఘం అర్థించింది.

పోర్చుగల్‌కు ఆయుధ సహాయాన్ని నిషేధించాలన్న తీర్మానానికి అనుకూలంగా ఓటు చేసిన రాజ్యాలలో "నాటో" కూటమి సభ్యురాలైన నార్వేకూడా వున్నది.

గతవారంలో 32 ఆఫ్రికన్ రాజ్యాల తరపున మనా, మొరాకో, ఫిలిప్పీన్స్ దేశాలు ప్రతిపాదించిన ముసాయిదాను ప్రత్యామ్నాయంగా వెనెజులా ఈ రాజీ ముసాయిదాను పాదించింది.

32 ఆఫ్రికన్ రాజ్యాలు తమ మద్దతుతో సమితి ప్రణాళికలో 7 వ అధికరణ కింద పోర్చుగల్‌కు సభ్యరాజ్యాలు సహాయంచేయరాదని నిర్దేశించాలని కోరాయి. ఇది నిపారసు రూపంలో వున్నప్పటికి, ఉద్దేశం అన్ని వివాదాలను తప్పనిసరిగా పరిష్కరించుకొనాలని విజ్ఞప్తి చేయడం సమితి ప్రణాళిక అరవ విభాగానికి గుణంగా వుండడానికి వీలుగా ఆమోదానికి వెనెజులా సవరణ పాదించింది. ఈ సవరణను తాము బలపరుస్తున్నామని ముసాయిదా ప్రతిపాదించిన తరపున మనా ప్రతినిధి అతెన్స్ జాసాకే ప్రకటించాడు.

ఆంధ్రలో నాదస్వర విద్వాంసుల సమావేశం

షేక్ ఆదం సాహెబ్ విజ్ఞప్తి

చిలకలూరిపేట, ఆగస్టు 1—ప్రఖ్యాత నాదస్వర విద్వాంసులు, నాదస్వర విద్యా గురువు కలపతి శ్రీ షేక్ ఆదం సాహెబ్ ఈ క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు:

"ఆంధ్రప్రదేశ్‌లోగల దోలు, నాదస్వర విద్వాంసులను సమీకరించడానికి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించడానికి ఆంధ్రప్రదేశ్ స్థాయిలో ఒక సంస్థ వుండడం అవసరమనే ఉద్దేశంతో కొందరు ప్రముఖ నాదస్వర విద్వాంసుల సలహా సమావేశం ఆగస్టు నాల్గవ తేదీన ఒక సమావేశాన్ని ప్రత్యేకంగా ఏర్పాటుచేస్తున్నాము.

"సమావేశంలో సంస్థ స్థాపన నభ్యత్వం, కార్యవర్గం రూపీకరించబడుతుంది. ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీ ప్రభుత్వం వద్దకు దోలు, నాదస్వర విద్వాంసుల ప్రతిపత్తిని, తదితర సమస్యలను తర్చించడానికి రాయబార వర్గాన్ని ఎన్నుకొనడం జరుగుతుంది.

"వ్యవధి తక్కువయినందువల్ల, చిరునామాలు లభ్యం కాకపోవడం కారణంగాను అందరికీ వేరువేరుగా వ్రాయలేకపోయాను కనుక ఈ విజ్ఞప్తినే ఆహ్వానంగా భావించి ఆగస్టు నాల్గవ తేదీ మధ్యాహ్నం చిలకలూరిపేటలోగల నాదస్వర విద్యా గురుకుల విద్యాలయంలో జరిగే ఈ సభకు సోదరులు, నాదస్వర విద్వాంసు లందరు వచ్చి సంస్థ స్థాపనను పటిష్టం చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను."

"సింగరాయకొండలో హౌరా' జనతా ఎక్స్‌ప్రెస్‌లు ఆపాలి"

నెల్లూరుజిల్లా రైల్వే వినియోగదారుల సంఘం అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, ఆగస్టు 1—నెల్లూరు (ఉత్తరం) రైల్వే స్టేషన్‌కు సమీపంలో పంతెన నిర్మాణానికి అనుమతించ వలసిందిగా జిల్లా రైల్వే వినియోగదారుల సంఘం కార్యవర్గం రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. ఈ పంతెన నిర్మాణానికి తమ వాటా ధనం యివ్వడానికి రైల్వేవారు అంగీకరించారు. ఎప్రోచ్ రోడ్ల నిర్మాణానికి అయ్యే వ్యయం భరించడానికి మునిసిపాలిటీ అంగీకరించింది.

కార్యవర్గసమావేశం గతనెల 29వ తేదీన ఇక్కడ శ్రీ ఆర్. ఎల్. రెడ్డి అధ్యక్షతన జరిగింది. శ్రీ రెడ్డి మాట్లాడుతూ పట్టణాభివృద్ధి, కృష్ణపట్నం రేవుకు సరాసరి ప్రయాణం విరాటంకంగా సాగడానికి పంతెన నిర్మాణం ఎంతైనా అవసరమని వక్కాణించారు.

సింగరాయకొండ రైల్వేస్టేషన్‌లో హౌరా, జనతా ఎక్స్‌ప్రెస్‌లు ఆపుచేయాలని, అది కందుకూరు, కనిగిరి, పొదిలి, దర్శి తాలూకాలను కలిపే ప్రధాన కేంద్రం కనుక ఆ రైళ్లను ఆపడం అవసరమని రైల్వే అధికారులను అభ్యర్థించారు.

నెల్లూరులో రైల్వే స్టేషన్‌లో ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని అభ్యర్థిస్తూ తీర్మానించారు. తూనం కేంద్రం ఏర్పాటు చేయాలని కూడా అర్థించారు.

విజయవాడ - రేణిగుంట ప్యాసింజర్ రైలును గూడూరుతో విలీనపరిచినందుకు విచారం వెలిబుచ్చారు. ప్రయాణీకుల ఇబ్బందుల దృష్ట్యా 440 నెంబరు రైలును విజయవాడ - రేణిగుంటకు పొడిగించాలని అభ్యర్థించారు.

కొమ్మలపూడిలో ప్యాసింజర్ బుకింగ్ కార్యాలయం ఏర్పాటు చేయాలని అర్థించారు.

నాయుడుపేట లెవెల్ క్రాసింగ్ వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మించడానికి వెంటనే అనుమతివ్వవలసిందిగా హైవేస్‌శాఖ వారిని తిరిగి అభ్యర్థించారు అందుకు తగు మొత్తాన్ని రేటా యించవలసిందిగా కోరారు.

పటమటలంకలో గ్రామసభ

పటమటలంక, ఆగస్టు 1—గత ఆదివారం ఇక్కడ జరిగిన శ్రమదానంలో 14 మంది గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామంలో పార్కు, 4 వీధులు ఊడ్చి, చెత్తను యిరువుగా తరలించారు. శ్రమదానం రెండు గంటలు జరిగింది.

తరువాత గ్రామస్థుల సమావేశం శ్రీ అనపగడ్డ సుబ్బారావు అధ్యక్షతన జరిగింది శ్రీయుతులు యిలపర్తి సాంబశివరావు, కె. వి. రంగారావు, శాస్త్రి భాస్కరరావు, వి. పరశురామరాజు, సి. నాగభూషణం గారలు గ్రామ సమస్యలను గురించి ఉపన్యసించారు.

పటమటలంక గ్రామంలోను మరియు చుట్టుపక్కల, కరెంటు తీగెలు కోసికొనిపోవుట, స్టార్టర్లు దొంగిలించుకొనిపోవుట, ఇండ్లు బోరీలు వగయిరా దొంగతనాలు విపరీతంగా జరుగుతున్నందున బందోబస్తు ఏర్పాటు చేయవలసినదిగా పోలీసు రక్షణశాఖ వారి కోరుతూ తీర్మానించారు.

గ్రామ పార్కు, కాంపౌండులో పిల్లలు ఆడుకొనుటకు జేలన్సు లెవి, స్వింగింగ్ రింగ్సు వగయిరా పిల్లల ఆటసామగ్రి ఏర్పాటు చేయవలసినదిగా పంచాయతీ వారి కోరుతూ తీర్మానం చేశారు.

జరుగువానిపాలెం హత్యకేసు

జిల్లా సెషన్స్ జడ్జి ముందు విచారణ ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, ఆగస్టు 1—దివి తాలూకా జరుగువానిపాలెం హత్యకేసు స్థానిక జిల్లా సెషన్స్ జడ్జిముందు 26 వ తేదీన విచారణకు వచ్చింది. ముద్దాయి అప్పికట్ల వెంకటసుబ్బయ్య తన మూడవ భార్య మునియమ్మ శీలాన్ని శంకించి గత మార్చి 20 వ తేదీన జరుగువానిపాలెంలో అమెను, అమెకు పుట్టిన తన కుమార్తె లిద్దరు (ఆయిదు ఎనిమిదేండ్లవారు) ని హత్య చేసినట్టు అభియోగం.

దివి తాలూకా కోడూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. ఎల్. ఎన్. మూర్తి సహాయంతో అడిషనల్ ప్రాసిక్యూటర్ శ్రీ జి. ఎస్. ప్రకాశరావు ప్రాసిక్యూషన్ నిర్వహించారు. ఈ కేసును జిల్లా పబ్లిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. నాగయ్య చౌదరి దర్యాప్తు చేసి ఛార్జిషీటు దాఖలుచేశారు. ముద్దాయి తరపున శ్రీ పట్టా రామశేషయ్య హాజరయ్యారు. కేసు విచారణ కొలకింపడానికి పెక్కుమంది వస్తున్నారు.

పొగాకుధర తగ్గుదల

హనుమాన్‌జంక్షన్ ప్రాంతంలో రైతుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హనుమాన్‌జంక్షన్, ఆగస్టు 1—ఇక్కడ మార్కెట్‌లో జరుగుతున్న వ్యాపారంలో పొగాకు వ్యాపారం ముఖ్యమయినది. ఇక్కడ నుంచి ఆంధ్రలో పలుప్రాంతాలకు, మద్రాసు రాష్ట్రానికికూడా పొగాకు ఎగుమతి చేయబడుతుంది. ఈ ఏడాది ముఖ్యంగా పొగాకు పండించే రైతులకు తీవ్రనష్టం వాటిల్లింది. సకాలంలో ఎరువులు లభించక వాతావరణం బాగుండక తెగుళ్ళవలన పొగాకు తోటలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం పొగాకుపై వస్తు కూడ వెంచుట మూలంగా రైతుకు పొగాకుపై గిట్టుబాటు ధర లభించుటలేదు.

పొగాకుకు మార్కెట్‌లో మంచిధరకూడా లేక పోవడంవల్ల రైతాంగం ఆందోళన చెందుతున్నది. అయినా రైతాంగానికి సకాలంలో సక్రమంగా ఎరువులు సరఫరా చేయించకపోవడం పొగాకు పండించే రైతులు నిస్పృహచెంది పొగాకు తోటలు వేయడం జరుగక పోవచ్చునని కూడ భావించబడుతున్నది.

బందరులో ఉచిత వైద్యశాలకు ప్రారంభోత్సవం

డాక్టర్ హెచ్. మృత్యుంజయరావు చే

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, ఆగస్టు 1—ఇక్కడ జిలాల పేటలో ఉచితవైద్యశాలకు జిల్లావైద్యాధికారి డాక్టర్ మృత్యుంజయరావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. ఆనువంత్రి ఏర్పాటుకు రోటరీ క్లబ్ కార్యదర్శి శ్రీ ఆర్. వి. నరసింహారావు ఉచితంగా భవన సౌకర్యం కలుగజేశారు. క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఆర్. డి. ఎల్. నరసింహమూర్తి అహూతులకు స్వాగతం చెప్పారు.

డాక్టర్ చిలంకుర్తి సుబ్బారావు మాట్లాడుతూ ఆనువంత్రి చరిత్రవివరించారు. డాక్టర్ టి. టి. వి సుబ్రహ్మణ్యేశ్వరరావు ప్రధాన అతిథిని పరిచయం చేశారు.

డాక్టర్ మృత్యుంజయరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవలను కొనియాడారు.

జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ వి. ఆర్. కలపతిరావు పాఠశాల పిల్లలకు పాలు పంపిణీ చేశారు. క్లబ్ కృషిని శ్లాఘించారు. శ్రీ శింగంశెట్టి శ్రీధరం మాట్లాడుతూ ఆనువంత్రికి అయిదు వందల రూపాయలు విరాళమిచ్చిన ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పైడి శంకరప్రసాద్‌ను అభినందించారు ఉచితంగా సేవ చేస్తున్న డాక్టర్ సి.హెచ్ సుబ్బారావును కూడా అభినందించారు. శ్రీయుతులు వద్దిరంగారావు, తురగా వెంకటరావుగారలు కూడా ప్రసంగించారు.

కార్యదర్శి శ్రీ ఆర్. వి. నరసింహారావు వందన సమర్పణ చేశారు.

కైకలూరు తాలూకా కోరుకొల్లు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల భవనానికి ఇటీవల జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మాగంటి అంకినీడు ప్రారంభోత్సవం చేసినప్పటి ఫొటో

సంగం రైతుల ఇండ్లపై సేల్స్‌టాక్స్ అధికారుల దాడి

45 పుట్ల ధాన్యం వశంచేసుకొని జామీన్‌పై విడుదల

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, ఆగస్టు 1— నెల్లూరు కమర్షియల్ టాక్స్ అధికారులు మొన్న 24 వ తేదీన సంగం రైతుల దాన్యాగారాలపై దాడి జరిపి, సేల్స్‌టాక్స్ ఎగవేస్తున్నారనే ఆరోపణపై శ్రీ కొరిమెర్ల రాయలు ఇంటిలో పోసివున్న 45 పుట్ల ధాన్యాన్ని వశపరచుకొన్నట్టు తెలుస్తున్నది.

ఈ ధాన్యంలో శ్రీ కొరిమెర్ల రాయలగారివి 13 పుట్లు, శ్రీ కొరిమెర్ల రమణయ్యగారివి 8 పుట్లు, శ్రీ వల్లం వెంకురెడ్డిగారివి 9 పుట్లు, శ్రీ మందాడి రామయ్యగారివి 15 పుట్లు మొలగొలకులు దాన్యం చేరి వున్నవని తెలుస్తున్నది. విడివిడిగా వారివారి పేర్లతో జామీనుపై ఇవ్వ విరాకరించారు. కాని శ్రీ రాయలుగారిపద్ద రూ 3000 లు కట్టించుకొని, జామీనుపై మూడవవాడు ధాన్యం విడుదలచేసినట్టు తెలుస్తున్నది.

సంగంలోనే శ్రీ ఆదూరి ఆడబాకలంగెట్టి ఇంటిలో 100 నేత డబ్బాలు, హిందీపండిట్ వెంకటలక్ష్మి యింటిలో 18తూములరాగులు, శనగవరపు వెంకటరమణయ్యగారి యింటిలో 10 తూముల జొన్నలు పట్టుకొని 3000 రూపాయలు జామీనుపై విడుదల చేసినట్టు తెలుస్తున్నది.

వరిగొండలో బొమ్మలు తయారు శిక్షణ కేంద్రానికి ప్రారంభోత్సవం

నెల్లూరు, ఆగస్టు 1—ఇక్కడకు అరు మైళ్ళలోని వరిగొండ గ్రామంలో 4,760 రూపాయల వ్యయంతో రంపపుపొడి బొమ్మల శిక్షణ కేంద్రం ప్రారంభించబడింది. అఖిల భారత చేత వనుల బోర్డువారు దీనిని నిర్వహిస్తున్నారు.

ఈ శిక్షణ కేంద్రానికి వరిగొండలో 28వ తేదీన కేంద్ర చేతివనుల అభివృద్ధి కేంద్రానికి (బెంగుళూరు) చెందిన శ్రీ పి. హరిహరం ప్రారంభోత్సవం చేశారు.

ఆకర్షణీయమైన రంపపుపొడి బొమ్మలు తయారు చేయడానికి వరిగొండ చిత్రకారులకు అరు నెలలు శిక్షణ ఇవ్వబడుతుంది.

నెల్లూరు కళాశాల విద్యార్థి సంఘం ఎన్నికలు

నెల్లూరు, ఆగస్టు 1— స్థానిక వి.ఆర్. కళాశాల విద్యార్థి సంఘం ఎన్నికలు 28 వ తేదీన జరిగాయి. ఈ దిగువవారు ఎన్నికయ్యారు: శ్రీయుతులు బి. శేషారెడ్డి (అధ్యక్షుడు), డి. వి. సుబ్రహ్మణ్యం (ఉపాధ్యక్షుడు) వి. రామకృష్ణయ్య (కార్యదర్శి), సి. వేణుగోపాల్ (సంయుక్త కార్యదర్శి).

శ్రీ దర్భా రామమూర్తి ఎన్నికలు నిర్వహించారు.

దేవాదాయ, ధర్మాదాయ శాఖ

విజయవాడనుంచి డిప్యూటీ కమిషనర్ ఆఫీస్ తరలింపు?

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, ఆగస్టు 1 — విజయవాడలో వున్న హిందూ దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఆఫీసును ఎత్తివేయడానికి ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

ఇకనుంచి గుంటూరుజిల్లా మొదలు రాయలసీమ జిల్లాలకు ఒక డిప్యూటీ కమిషనర్ ఆఫీసు నంద్యాలలోను, కృష్ణా జిల్లా మంచి శ్రీ కాకినాడ జిల్లా వరకు గల జిల్లాలకు ఒక డిప్యూటీ కమిషనరు ఆఫీసు కాకినాడలోను ఏర్పాటు చేస్తున్నట్టు కూడా తెలుస్తున్నది.

రాజమండ్రి వీవర్స్ కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటి

రాజమండ్రి, ఆగస్టు 1—'ది రాజమండ్రి వీవర్స్ కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటి లిమిటెడ్' వార్షిక సమావేశం సొసైటి అధ్యక్షులు శ్రీ ఆళవు నాగరాజు అధ్యక్షతన శ్రీ నాగరాజు జూనియర్ బేసిక్ విద్యాలయం వీవర్స్ కాలనీలో ఇటీవల జరిగింది.

ఈ దిగువ నూతన డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు:

శ్రీయుతులు ఆళవు నాగరాజు (అధ్యక్షులు), వేమన సూర్యారావు (ఉపాధ్యక్షులు) కనకం అప్పలస్వామి (కార్యదర్శి), పిల్లారిశెట్టి ఆంజనేయులు, డాక్టర్ గోచేటి శ్రీరామారావు, కవిశాండల శ్రీరామచంద్రమూర్తి, జిలగం మల్లయ్య శ్రీ దొంతంశెట్టి తాతాచార్యులు (డైరెక్టర్లు)

సొసైటి అభివృద్ధి, గృహనిర్మాణపథకం, ప్రభుత్వం వారి అప్పులు మొదలగు విషయాలను గురించి శ్రీయుతులు ఆళవు నాగరాజు, వేమన సూర్యారావు, కనకం అప్పలస్వామిగారలు ప్రసంగించారు. శ్రీ నాగరాజు అల్పాహార విందు చేశారు. శ్రీ నాగరాజు జూనియర్ బేసిక్ విద్యాలయాన్ని మిడిల్ స్కూల్‌గా చేయడానికి భవనాన్ని కట్టించడానికి శ్రీ నాగరాజు వాగ్దానం చేశారు. శ్రీ కనకం అప్పలస్వామి వందన సమర్పణ చేశారు.

అత్తిలి సమితి ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు

ఏలూరు, ఆగస్టు 1 — అత్తిలి పంచాయతీ సమితి ప్రాంతంలోని వివిధ గ్రామాలలో 3 602 రూపాయలు విలువగల 27 అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి. లేబరు బ్యాంకులకు చెందిన 1062 మంది గ్రామీణ వలంటీర్లు ఈ శ్రమదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు.

ఇటీవల చెందులూరు పంచాయతీ సమితి సభ్యులు సమితి అధ్యక్షులు శ్రీ వి. వల్లి కాట్టునరావు అధ్యక్షతన సమావేశమయ్యారు. వైవర్ ఇరిగేషన్ పనులకు 5 వేల రూపాయలు, ప్రాథమిక విద్యకు పదివేల రూపాయలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 8 వేల రూపాయలు సాధారణ నిధులనుంచి మంజూరు చేశారు.

ముదూరు, గంగన్నగూడెం, విజయరాయి, మీనంపేట గ్రామాలకు కందర్లగ్రామం కూడా నియమించడానికి నిర్ణయించబడింది. శ్రీయుతులు పి. వి వరసింహారావు, ఎన్. గోపాలకృష్ణమూర్తి గారలు ఈ సమావేశానికి హాజరైన వారిలో వున్నారు.

ఆంధ్రదేశ రైలు ప్రయాణీకుల సంఘం

గుంటూరు ఆగస్టు 1 — ఆంధ్రదేశ రైలు ప్రయాణీకుల సంఘ కార్యవర్గ సమావేశం ఆగస్టు రెండవ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు గుంటూరు - బొంబాయి డాక్టర్ రావూరి వెంకట సుబ్బారావు భవనంలో జరుగునని సంయుక్త కార్యదర్శి శ్రీ త్రివురమల్లు లక్ష్మయ్య గుప్త తెలియజేస్తున్నారు.

అమలాపురం కాలేజి విద్యార్థి సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

అంబాజీపేట, ఆగస్టు 1—అమలాపురంలోని ఎస్. కె. బి. ఆర్. కళాశాల విద్యార్థి సంఘం ఎన్నికలను గత 25వ తేదీన ప్రిన్సిపాల్ శ్రీ జి. పి. రామేశం నిర్వహించారు మొత్తం 870 మంది విద్యార్థులలో 820 మంది హాజరయ్యారు. విద్యార్థి సంఘానికి ఈ క్రిందివారు ఎన్నికయ్యారు.

శ్రీయుతులు పి. వి. కె. వి. రామచంద్రరాజు (అధ్యక్షుడు), సి. హెచ్. వి. దత్ (కార్యదర్శి), వై. మల్లేశ్వరరావు పి. వి ఎస్. రాజు, సి. హెచ్. ఎస్. మూర్తి రవి (సహాయ కార్యదర్శులు)

సాహితీసమితి: శ్రీ మురళీకృష్ణ (అధ్యక్షుడు), శ్రీ ఎం. శేషగిరిరావు (కార్యదర్శి)

సోషల్ సర్వీస్ అసోసియేషన్: శ్రీ డి. ఎల్ వి. సత్యనారాయణ (అధ్యక్షుడు), శ్రీ వై. రాంబాబు (కార్యదర్శి)

స్పోర్ట్స్: శ్రీ జె పి. రమణరావు (అధ్యక్షుడు) శ్రీ కె. వి రామన్ (కార్యదర్శి).

మేథమేటిక్స్, సైన్స్ అసోసియేషన్: శ్రీ వి ఎస్. ఆర్. మూర్తి (అధ్యక్షుడు). శ్రీ వంజీవరావు (కార్యదర్శి).

హ్యూమానిటిస్: శ్రీ వి. వెంకటరావు (అధ్యక్షుడు). శ్రీ అర్జునరావు (కార్యదర్శి)

కుమారి గొల్లకోట సత్యవతి బాలికల ప్రతినిధిగా ఎన్నికయినారు.

సైన్యంలోకి అభ్యర్థుల ఎన్నిక

రిక్రూట్‌మెంట్ పార్టీ పర్యటన వివరాలు

విశాఖపట్నం, ఆగస్టు 1—సైన్యంలోకి అభ్యర్థులను ఎన్నికచేయడానికి రిక్రూటింగ్ పార్టీవారు ఈ దిగువ ప్రాంతాలలో పర్యటిస్తారు. చేరదలచుకొన్నవారు ఆయా ప్రాంతాలలో రిక్రూటింగ్ పార్టీవారిని కలవనుకొని సంప్రతి కవచ్చును.

ఏలూరులో ఆగస్టు 5 6 తేదీలలోను, కాకినాడ 9 10 తేదీలు, విజయవాడ 16 17 తేదీలు, రాజమండ్రి 19, 20 తేదీలు, కైకలూరు 26 27, 28 తేదీలలోను రిక్రూట్‌మెంట్‌పార్టీ మకాం చేస్తుంది.

కడువుకొని 17, 25 ఏండ్ల మధ్య వయస్కులు సైన్యంలో చేరడానికి అర్హులు.

వంటవని, బాకలి, మంగలి తదితరపనులు చేసేవారికి వయోపరిమితి 35 ఏండ్లు రెజిమెంటల్ సెక్యూరిటీ దళాలలోపనిచేసిన మాజీ సైనికులకు వయోపరిమితి వరుసగా 45, 48 ఏండ్లు.

సైన్యంలో చేరేవారి ఎత్తు 5 4 అడుగులు బరువు115 పౌనులు, ఛాతీ 31-33 అంగుళాలు వుండాలి.

వంట పని, బాకలి, మంగలి తదితర పనులలో చేరే వారికి శరీర ప్రమాణం ఈ క్రింది విధంగా వుండాలి; ఎత్తు 5"1". బరువు 105 పౌనులు. ఛాతీ 30"32".

మక్కివారిపేటలో రేడియో హాలు నిర్మాణం

మంగళగిరి, ఆగస్టు 1 — ఇక్కడకు 2 మైళ్ళ దూరంలో వున్న నవులూరు పంచాయతీలోని మక్కివారిపేటలో రేడియో హాలు గ్రంథాలయ భవనానికి కావలసిన స్థలం నిమిత్తం చిలుకలపూడి యాసోల్ సుమారు వెయ్యి రూపాయల విలువగల స్థలాన్ని విరాళ మిచ్చారు.

బోర్డ్ మీటింగ్ శ్రీ వి. బాలకోటయ్య అధ్యక్షతన జరుపబడి మక్కివారి పేటలో రేడియో హాలు నిర్మించుటకు తీర్మానించారు.

యాళ్ళ పుండరీకాక్షుడు కాలధర్మం

అంబాజీపేట, ఆగస్టు 1—అమలాపురం మునిసిపల్ కౌన్సిల్ పక్షుడు శ్రీ యాళ్ళ పుండరీకాక్షుడు 25వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా పీరవారంలో కనిపోయారు. ఈయన వయస్సు సుమారు 60సంవత్సరాలు.

మునిసిపాలిటీగా అమలాపురం రూపొందిన నప్పటినుంచి వీరు కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికవుతున్నారు

మునిసిపల్ చైర్మన్ శ్రీ రవణం రామచంద్రరావు, ఇతర పక్షులు వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

బందరులో పంచదార సరఫరాకు కార్డుపద్ధతి అమలు

పట్టణానికి నెలకు వెయ్యిబస్తాలు అవసరమని అంచనా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, ఆగస్టు 1—బందరులో నేటి నుంచి కార్డు పద్ధతిపై పంచదార పంపిణీకి కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం ఏర్పాట్లుచేశారు.

28 వార్డులలోని కుటుంబాలకు పంచదార పంపిణీ గుర్తింపు కార్డులు అందజేశారు ఈ కార్యక్రమాన్ని మునిసిపల్ కమిషనర్ శ్రీ మీర్జాఅన్వర్ బేగ్ ఉపాధ్యాయుల ద్వారా నిర్వహించారు.

అయిదుగురు, అంతకు తక్కువమంది గల ఒక కుటుంబానికి పదరోజులకు ఒక కిలో, అయిదుగురకు పైగా వున్న కుటుంబానికి రెండు కిలోల చొప్పున పంచదార యివ్వబడుతుంది.

పట్టణంలోని 28 వార్డులకు 32 మంది డీలర్లను మేర్పాటు చేశారు. మరి రెండు ప్రత్యేక వర్గాలకు డీలర్లను నియమించారు ఒక్కొక్క డీలరు 200 కార్డులకు పైగా పంచదార యిస్తారు.

అయిదుగురు లోపుగా వున్న కుటుంబాలకు 10 333 కార్డులు యిచ్చారు. అయిదుగురికి పైగావున్న కుటుంబాల కార్డుల 8 002.

ఈ కార్డుల దృష్ట్యా నెలకు వెయ్యిబస్తాల పంచదార బందరులో పంపిణీ కాగలదని అంచనా వేయబడింది.

రైస్ సప్లయి పొందిన డీలర్ల సమావేశం జూలై 30 తేదీన రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ కె. నారాయణరావు అధ్యక్షతన జరిగింది. అప్పుకం క్రమపద్ధతిలో జరగాలని, దానిని ఉల్లంఘించినవారిపై తీవ్ర చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు

బందరు తహసీల్దారు శ్రీ సమయం నాగేశ్వరస్వామి ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ పద్ధతివల్ల పంచదార అందరికి సులభంగా లభించవచ్చు.

తాడేపల్లిగూడెంలో పంచదార కొరత

కార్డులో పేర్కొన్న విధంగా లభించక ప్రజల ఇక్కట్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, ఆగస్టు 1 —ఇక్కడ పంచదార పంపిణీ సందర్భంలో అధికారులు పెట్టిన నిబంధనలకు ప్రజలు అసంతృప్తి చెందుతున్నారు. పంచదార కోటా తగ్గించబడిన దనుక కుటుంబానికి నెలకు అర కిలోనుంచి నాలుగు కిలోలవరకు పంచదార పంపిణీ చేయడానికి గుర్తింపు కార్డులు జారీ చేయబడినవి.

మునిసిపాలిటీవారు ప్రతి కుటుంబ సభ్యుల సంఖ్య, ఆదాయం, వృత్తి వివరాలను సేకరించారు.

కొన్ని సందర్భాలలో, నెలకు ఎనిమిది కిలోల పంచదార వినియోగించే కుటుంబాలకు రెండు, రెండున్నర కిలోలు మాత్రమే మంజూరు చేస్తూ కార్డులు యివ్వబడ్డాయి.

ఇక్కడ కేటాయించిన పిల్లలో సగం మాత్రమే విడుదల చేయబడింది. దానితో ఈ కార్డులలో పేర్కొనబడిన వారికి సగం మాత్రమే విక్రయించబడింది.

మునిసిపల్ లేదా రెవిన్యూ అధికారులు పంచదార వినియోగించే వారి వివరాలు సేకరించి వుండవలసింది.

జిల్లాలో మూడు పంచదార ఫ్యాక్టరీలు వున్నా, స్థానికులకు పంచదార లభ్యం కానందుకు ప్రజలు నిస్పృహ చెందుతున్నారు.

అయిదువేల జనాభాగల ప్రతి గ్రామంలోను పంచదార పంపిణీకి గుర్తింపు కార్డులు జారీచేయబడతాయి.

తణుకులో

తణుకు, ఆగస్టు 1 — కార్డుల పద్ధతి ప్రవేశపెట్టి ప్రజలకు పంచదార సప్లయి చేసే విషయం ఇక్కడ ఇంకనిర్ణయించలేదు.

పంచదార పంపిణీకి జరగుతున్న ఏర్పాట్లు ప్రజలకు సరిగా తెలియడంలేదు.

పంచాయతీవారు మాత్రం ఇంటింటికివచ్చి పేర్లు నమోదుచేసుకొని వెళ్ళారు.

హోటళ్ళలో కూడ బెల్లం కాఫీ మాత్రమే ఇస్తున్నారు.

బెల్లం రేటుకూడ విపరీతంగా పెరిగిపోతున్నది. కార్డులు త్వరగా అందచేసే సక్రమంగా పంచదారను సరఫరా చేయనిచో ప్రజలు చాలా ఇబ్బంది పడవలసివస్తున్నది

పంచదారలేక రొట్టెల దుకాణాలు మూసివేశారు. అందువల్ల అనుక్షణంలో రోగులు ఎంతో ఇబ్బందిపడుతున్నారు.

అంబాజీపేటలో బంగారం స్వాధీనం

అంబాజీపేట, ఆగస్టు 1— అంబాజీపేట సంతలో 27 వ తేదీన ఒక వ్యక్తుడు 135 గ్రాముల బంగారం ఇండియా రక్షణ చట్టానికి వ్యతిరేకంగా అమ్మబడు ప్రయత్నిస్తున్నాడనే ఆరోపణపై అమలాపురం సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ ఎ. కృష్ణమాచార్యులు, ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. గుడిప్రసాదరావు అతనిని పట్టుకున్నారు. దర్యాప్తు చేస్తున్నారు.

ఆకాశవాణి

శనివారం, ఆగస్టు 3

(శక 1885 క్రోధి 12)

విజయవాడ

357-1 మీ (840 కిలోసై)

ఉ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 భక్తిరంజని: శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం. 6-55 సూక్తి ముక్తావళి. 7-00 తెలుగులో వార్తలు, 7-15 నేటి విశేషం, 7-20 సంగీత శిక్షణ, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 దేశభక్తి గీతాలు, 8-30 ఎస్. ఆర్. జానకి రామన్. మ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుంచి రిలే), 1-00 రేడియో కళాశాల, 1-50 తెలుగులో వార్తలు, 2-00 బొమ్మరిల్లు: పిల్లల కార్యక్రమం. సా 6 00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6.20 గ్రామస్థుల కార్యక్రమం, ప్రకటనలు, దరలు, వాతావరణం, 7-00 తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ఈద్-మిలాద్: ప్రసంగం (తెలుగు). 7-40 విరామ సంగీతం, 7-45 అభిజ్ఞుల అభిప్రాయం, 8-00 ఫిల్మ్ సంగీతం, 8.15 ఉభయకళలోపరి - శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీనుంచిరిలే). 8-40 లలిత సంగీతం, 8.55 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం, 11-00 ఆంగ్లమునవార్తలు, 11 05 వాతావరణ సూచన, జన గణ మన; ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ 6-30 సుప్రభాతం. కార్యక్రమ వివరణ, 6-40 ఆంగ్లమున వార్తలు. 6-45 భక్తిరంజని (విజయవాడ నుంచి రిలే). 6-50 సూక్తి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు, 7-15 ప్రమత్తాంకం. 7-20 సంగీత శిక్షణ. 7 30 బృందగానం. 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 విజయవాడవలె. మ 12-3 కార్మికుల కార్యక్రమం. 1-00 రేడియో కళాశాల (విజయవాడ నుంచి రిలే). 1-30 లలిత సంగీతం: వి. సరళ, 1-50 తెలుగులో వార్తలు, 2-00 హైదరాబాద్ నివలె, 3-30 అలాసందం. సా. 6-00 స్థానిక ప్రకటనలు. 6 05 ప్రాంతీయ వార్తలు, 7-00 తెలుగులో వార్తలు, 7-30 హైదరాబాద్ నివలె, 7-45 అభిజ్ఞుల అభిప్రాయం, 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ నుంచి రిలే). 8-40 విరామ సంగీతం, 8-45 పదినయ చిత్రం. 9.55 నేటి విశేషాలు. 9-00 ఆంగ్లమున వార్తలు. 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుంచిరిలే) 11-00 ఆంగ్లంలో వార్తలు. 11.05 వాతావరణ సూచన. జన గణ మన; ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

39.42 మీ (3355 కిలోసై)

ఉ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 హైదరాబాద్ ఎ వలె. మ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 కదంబం, 3-30 హైదరాబాద్ ఎ వలె. సా 6-00 హైదరాబాద్ ఎ వలె. 6-20 గ్రామస్థుల కార్యక్రమం ప్రకటనలు, దరలు, వాతావరం 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ఈద్-మిలాద్: ప్రసంగం (తెలుగు). 7-40 విరామ సంగీత

ఒరిస్సాలో భూదానోద్యమం

388 వేల ఎకరాలు విరాళంగా వచ్చినట్లు వార్త

ఇండోర్, ఆగస్టు 1 — ఒరిస్సాలో భూదానోద్యమం క్రింద 1963 మే 31వ తేదీ వరకు సుమారు 3 లక్షల 88 వేల ఎకరాలు విరాళంగా వచ్చినట్లు ఇక్కడి సర్వోదయ మండలి ప్రకటన ద్వారా తెలియవచ్చింది.

ఇదే కాలంలో గ్రామదానం రూపంలో ఈ రాష్ట్రంలో 1,698 గ్రామాలు విరాళంగా వచ్చినవని తెలియ జేశారు.

విరాళంగా వచ్చిన భూమిలో 1 29,336 ఎకరాలను భూమి లేని రైతులకు పంచి పెట్టారు 1.463 ఎకరాల భూమి న్యాయశాస్త్ర సంబంధమైన కారణాల వల్ల పంపిణీ చేయడానికి వీలులేదని ప్రభుత్వం ప్రకటించింది

1 698 గ్రామ దానాలలోను 591 గ్రామాలలో భూమిలేని రైతు కుటుంబాలకు భూమిని పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు.

గ్రామదానం గ్రామాలలోని పేద రైతులు పంటలను అభివృద్ధి చేసుకునే నిమిత్త రాష్ట్ర ప్రభుత్వం 10,05,716 రూపాయలను పంపిణీ చేసింది.

ఈజిప్టు, సిరియాలతో కలిసి యూనియన్ విగ్మించే వ్యవహారాలను నిర్వహించడానికి ఇరాక్ మొన్న ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసినట్టు డెమొక్రాన్ వార్త.

ఇండియాపై చైనా దురాక్రమణ ప్రమాదం

"దెబ్బకు దెబ్బ తీయగలమని పెకింగ్ గ్రహించగలవరకు వుంటుంది"

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య వివరణ

ఇండోర్, ఆగస్టు 1—

ఇండియా బలోపేతమైన దేశమని, దెబ్బకు దెబ్బ తీయగల శక్తి స్తోమతలు దానికి కలవని చైనా గుర్తించేవరకు మన ఉత్తర సరిహద్దుపై దురాక్రమణ ప్రమాదం వుంటుందని అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

ఆయన నిన్నరాత్రి ఇక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఈ పరిస్థితి దృష్ట్యా ఇండియా సైనికంగాను ఆర్థికంగాను శక్తివంతమైనదిగా రూపొందాలని అన్నారు శేషం ఆర్థికంగా బలీయమైనదిగా లేకపోయిన పక్షంలో అది సైనికంగా శక్తివంతమైనదిగా రూపొందలేదని ఆయన వివరించారు.

ఆలీన విధానాన్ని విమర్శించేవారు శత్రువుల వన్నాగాలకు లోనౌతున్నారని, ఈ విధానమొక్కటే మనలను పరిరక్షించగలదని మనం ఏచైనా ఒక కూటంలో చేరివున్న పక్షంలో చైనా దురాక్రమణ విషయంలో ప్రపంచం సానుభూతి సహాయం లభించి వుండేదికాదని ఆయన పేర్కొన్నారు.

పరస్పర విమర్శలపై కాంగ్రెస్‌వాదులకు హెచ్చరిక

పత్రికలలో పరస్పర విమర్శలకు పూనుకోవలదని హెచ్చరిస్తూ కేరళ, ఒరిస్సా, మధ్య ప్రదేశ్ కాంగ్రెస్ ప్రముఖులకు తాము లేఖలు వ్రాశామని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవయ్య వెల్లడించారు.

విశ్వాస ప్రకటనను తీసుకొనడం విషయంలో ముఖ్యమంత్రి, కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం అనుమతిని గైకొనవలెనని ఉందనవున్నదా అని ప్రశ్నించగా, అలాంటి ఆదేశ లేదని అయితే సంప్రదాయకంగా అనుమతిని గైకొంటున్నారని ఆయన వివరించారు.

ఇటీవలే రాజస్థాన్ ముఖ్యమంత్రి పంజాబ్ ముఖ్యమంత్రి తమపై విశ్వాస మున్నదీ లేనిది తెలుసుకొనడానికి అనుమతించడం జరిగిందని ఆయన అన్నారు.

లోగడ ఎ ఐ సి. సి. జారీ చేసిన సర్క్యులర్ అనుసరించి చాలా కొద్ది మంది కాంగ్రెస్ మంత్రులు, లెజిస్లేటర్స్ తమ ఆదాయ వ్యయాలకు సంబంధించిన వివరాలను సంపారని, ఇది విచారకరమని ఆయన అన్నారు.

తమ తమ నియోజక వర్గాల ప్రజలతో సంబంధాలనుగురించి ఎ ఐ.సి.సి. జారీ చేసిన మరొక సర్క్యులర్‌కు కూడా చాలా కొద్దిమంది మంత్రులు, తమ సమాధానాలను పంపారని ఆయన తెలిపారు.

తమ నియోజక వర్గంతో తమ కృషిని గురించి పంపిన నివేదికలలోని సమాచారం అంత విశ్వసించదగినదిగా లేదని ఆయన అన్నారు.

రాష్ట్ర స్థాయిలో నెలకు రోజులపాటు జరిగే కాంగ్రెస్ కార్యకర్తల శిక్షణ కార్యక్రమానికి ఆయన ప్రారంభోత్సవం చేస్తూ సంస్థకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు కాంగ్రెస్‌వాదులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఆయన సూచించారు.

కొందరు కాంగ్రెస్ వాదులలో నిరాశాజనితలో పెంచిందని, 1947 లో అస్తిపాస్తులేలేవారులు ఇప్పుడు లక్షలాధికారులగాను, కోటీశ్వర్లుగా వున్నారని, వారికి సుందరమైన భవనాలు, ఫ్యాక్టరీలు వున్నవని, ఇంత ఐశ్వర్యాన్ని సమకూర్చుకొనడానికి వారికి చెప్పుకోతగ్గ పనులు లేవని శ్రీ సంజీవయ్య పేర్కొన్నారు.

ప్రజా జీవితంలో అసమర్థతను, అవినీతిని ప్రజలు అంగీకరించరని, వాటి విషయంలో కాంగ్రెస్‌వాదుల నడవడి వంచన అపకీర్తికరంగావున్నదని ఆయనతెలిపారు.

కాంగ్రెస్‌వాదులు నిష్కళంకమైన ప్రజాజీవితాన్ని అలవర్చుకొనాలని ఆయన అన్నారు.

ఆదర్శప్రాయంగా కాంగ్రెస్ వాదులు వ్యవహరించాలని ఆయన సూచించారు.

మధ్యప్రదేశ్ మంత్రివర్గంపై కొన్ని ఆరోపణలు చేస్తూ, కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి ఇక మెమొరాండం అందినదని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య ఇక్కడ వెల్లడించారు

ఈ మెమొరాండం గురించి కేంద్ర పార్లమెంటరీబోర్డు సమావేశంలో చర్చించడం జరగుతుందా? అని ప్రశ్నించగా చర్చించరని తాము చెప్పనని ఆయన అన్నారు

మధ్యప్రదేశ్ కాంగ్రెస్‌లోని ప్రస్తుత కలతలకు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం బాధ్యత వున్నదనే ఆరోపణ పూర్తిగా నిరాధారమని ఆయన ఖండించారు.

బొంబాయి వద్ద విమాన ప్రమాదం

అరబ్ రిపబ్లిక్, భారతీయ అధికారుల చర్చలు

బొంబాయి, ఆగస్టు 1—గత ఆదివారం నాడు పశ్చిమ కనుమలలో కుప్పకూలిన కయిరో విమాన ప్రమాదం సంభవించడానికి ఇక్కడ కాంతా క్రజ్ విమానాశ్రయం వద్ద అరబ్ రిపబ్లిక్ ఇండియా వైమానిక దళాల అధికారులు జరిపారు

అయిదుగురు సభ్యులతో కూడిన అరబ్ రిపబ్లిక్ బృందం మొన్న ఇక్కడికి వచ్చింది. వారితో జరిపిన చర్చలలో పాల్గొన్న భారత పౌర విమానయాన శాఖ అధికారులలో శ్రీ జె ఆర్. మల్‌హోత్రా, శ్రీ ఎస్. డి. దేశపాండే ప్రభృతులున్నారు.

కయిరో విమానం కూలిపోవడానికి ముందు ఆ విమానం పైలట్‌కు, కాంతాక్రజ్ విమానాశ్రయం అధికారులకు మధ్య జరిగిన రేడియో సంభాషణలు కూడా ఈ నిపుణులు విన్నారు.

తెలుగు భాష పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, ఆగస్టు 1— తెలంగాణా ప్రాంతంలోని తెలుగు తెలియని ప్రభుత్వోద్యోగులకు గత జూన్‌లో జరిపిన తెలుగు భాషా పరీక్షలో ఈ క్రింది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు:

9 10 11 14 25 28 34 41 47 49
50 54 55 57 63 64 69 70 82 83 114
34 50 58 60 74 77 82 89 91 94
95 214 17 27 47 51 61 71 76 79
308 12 20 33 35 36 78 87 404 21
23 38 52 74 76 90 514 19 30 35
50 69 77 80 87 604 08 09 23 45
48 52 67 72 73 85 87 722 29 32
33 38 47 48 57 60 62 77 78 82 83
80 97 99 810 12 16 26 29 35 37
41 46 47 52 65 74 77 82 97 99
904 06 12 18 26 40 41 77 79 81 82
1000 02 31 52 57 63 64 69 70
93 1105 23 36 43 67 69 70 1208
08 10 38 68 70 71 92 1308 39 57
1404 05 22 88 89 1503 04 06 33
34 37 39 52 55 59 84 1607 26 32
40 44 46 52 53 54 62 70.

683 నెంబరుగల అభ్యర్థి ఫలితాన్ని నిలిపివేశారు.

పరీక్షకు సమోదైన అభ్యర్థుల సంఖ్య: 1,674.

హాజరైన అభ్యర్థులు: 1 109

ప్యాసైనవారు: 178.

ప్యాసైన వారు: 16%.

హోండ్‌లూమ్ వీవింగ్ పరీక్షల ఫలితాలు

హైదరాబాద్, ఆగస్టు 1—గత ఏప్రిల్‌లో జరిగిన హోండ్‌లూమ్ వీవింగ్ పరీక్షలలో ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు:

లోయర్ గ్రేడ్

ఫస్ట్ క్లాస్

రాజమండ్రి: 47 మాత్రమే.

గుంటూరు: ఎవరూ ప్యాసు కాలేదు.

పుల్లంపేట: 120 138 147.

సెకండ్ క్లాస్

రాజమండ్రి: 3 4 5 8 9 17 19 20 23 24 25 26 29 38 39 44 45 48 53 54 60.

గుంటూరు: 68 75 76 80 83 84 86 89 92 93 96 99 113 114

పుల్లంపేట: 113 21 22 23 24 29 31 37 39 45 46 49 53 54 56 58 62 నుంచి 71.

హ్యాయ్యర్ గ్రేడ్

ఫస్ట్ క్లాస్

కాకినాడ: 192 మాత్రమే.

సెకండ్ క్లాస్

కాకినాడ: 180 182.183

మదురైలో ఈ విద్యా సంవత్సరం నుంచి బాలికలకు పాలిటెక్నిక్‌ను ప్రారంభించడానికి మద్రాసు ప్రభుత్వం నిశ్చయించినట్టు తెలుస్తున్నది

మద్యనిషేధం పరిశీలక బృందం

తన నివేదికను కొన్ని నెలలలోగా సమర్పించగలదట

హైదరాబాద్, ఆగస్టు 1— మద్యనిషేధం విధానం అమలును పరిశీలిస్తున్న బృందం తన నివేదికను కొద్ది నెలలో సమర్పించగలదని, ఈ బృందం అధ్యక్షుడు శ్రీ పేకేటి ఏన్ని ఎత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఈ బృందం ఇంతవరకు హిమాచల ప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, జమ్ము కాశ్మీర్, పంజాబ్‌లో కొంత భాగంలోను పర్యటించింది

గత వారంలో వారు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించి మొన్న సాయంకాలం రాజధానికి వచ్చారు.

మద్యనిషేధాన్ని అన్ని ప్రాంతాలలోను అమలు జరపాలని కోరుతూ ఏడు సంస్థలు, వ్యక్తులు తనకు విజ్ఞప్తులు అందజేశారని, మద్యనిషేధాన్ని తీవ్రంగా అమలు జరపాలని మరి కొన్ని కోరారని ఈ బృందం అధ్యక్షులు తెలియజేశారు

మద్యపానంవల్ల కలిగే చెడును గురించి జనసామాన్యంలో తీవ్రంగా ప్రచారం చేయవలసిన అవసరాన్ని అందరూ ఏకాభిప్రాయం వెలిబుచ్చారని ఆయన చెప్పారు

మద్యనిషేధంపై కేంద్రం శాసనాలు చేయడం జరుగుతుందని తాను భావిస్తున్నానని శ్రీ పేకేటి అన్నారు.

ప్రత్యేక ప్రాంతాలకు అవసరమైతే ప్రత్యేక శాసనాలు చేయవచ్చునని ఆయన చెప్పారు.

వర్షాభావం దృష్ట్యా నీటి వనరుల వినియోగం

గరిష్ఠ పరిమితి మేరకు జరగవలెనని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 1—

వర్షాలు సకాలంలో కురవకపోవడం మూలంగా పంటలు పెద్ద ఎత్తున దెబ్బతినకుండా నివారించడానికి ప్రస్తుతం లభ్యమయ్యే నీటి వనరులను గరిష్ఠ పరిమితి మేరకు వినియోగించవలెనని, సాధ్యమైనంతమేర కాలువలకు అదనంగా నీరు విడుదల చేయవలెనని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు సూచించినది

వర్షాభావం ఏర్పడిన ప్రాంతాలలో పరిస్థితి దెబ్బ తగలకుండా నివారించడానికి ప్రస్తుతం లభ్యమయ్యే నీటి వనరులను గరిష్ఠ పరిమితికి వినియోగించుకోవాలని, దుర్భిక్షం ఏర్పడిన ప్రాంతాలకు నీటిని సరఫరా చేయడానికి తగు ఏర్పాట్లు చేయాలని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ సూచించింది అంతర్ రాష్ట్రీయ కాలువలు గల ప్రాంతాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చర్యలు గైకొనాలని, దుర్భిక్ష ప్రాంతాలకు నీటిని సరఫరా చేయడానికి అధిక ప్రాధాన్యం యివ్వాలని, అవసరమయిన పక్షంలో కేంద్రం కూడా రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయం అందజేయగలదని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ సూచించింది.

తెలుగు అధికార భాష చేసే సమస్య

అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 1— ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నిన్న అసెంబ్లీలో శ్రీ ఎ వి వజ్రవేలు చెట్టి ప్రశ్నకు సమాధానమిస్తూ అన్ని శాఖలలోను అన్ని స్థాయిలలోను అధికార కార్యకలాపాలకు తెలుగును ప్రవేశపెట్టడానికి కాలపరిమితి ఏదీ విధించబడలేదని చెప్పారు.

వ్యవహారాల నిర్వహణలో ఇబ్బందులు కలుగని విధంగా అధికార సాధ్యమైనంతలో సత్వరంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోను తెలుగును ప్రవేశపెట్టాలన్నది ప్రభుత్వ విధానమని ఆయన అన్నారు.

నిర్బంధ పొదుపు పథకం

ప్రవేశపెట్టడంవల్ల సేవింగ్స్ సర్టిఫికెట్ల విక్రయం తగ్గలేదని అధికార ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 1—

నిర్బంధపు పొదుపు పథకాన్ని ప్రవేశపెడుతూ చేసిన ప్రకటనవల్ల పొదుపు సర్టిఫికెట్ల విక్రయానికి దెబ్బతగలలేదని, పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంకులనుంచి కూడా పెద్ద మొత్తాలు తిరిగి తీసివేసుకొనడం సంభవించలేదని తాజా పరిస్థితులు సూచిస్తున్నట్టు అధికార పత్రికా ప్రకటనవల్ల తెలుస్తున్నది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మొదటి మూడు నెలలలో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం కింద 13.20 కోట్ల రూపాయల మొత్తం వసూలైంది. ఇంతవరకు ఏ సంవత్సరంలోను ఇంత పెద్ద మొత్తం వసూలు కాలేదు

1960 సంవత్సరంలో మొదటి మూడు నెలలలో 10.42 కోట్ల రూపాయల మొత్తం వసూలైంది.

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం కింద వసూళ్ళు పెరగడానికి దోహదం అన్నిరాష్ట్రాలు తోడ్పడ్డాయి.

గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్‌లు గత ఏడాది మొదటి మూడు నెలలలో ఏర్పడిన చిక్కులను తొలగించుకొన్నవి.

పశ్చిమ బెంగాల్, మైసూరు, మద్రాసు, ఢిల్లీలో తమ వసూళ్ళను పెంపొందించాయి.

ఈ ఏడాది మొదటి మూడు నెలలలో 3.4 కోట్ల రూపాయలు వసూలు చేసి అన్ని రాష్ట్రాల కంటె ఎక్కువ మొత్తాన్ని వసూలు చేసిన మహత్తను పశ్చిమ బెంగాల్ పొందింది.

తరువాత స్థానం 2.31 కోట్ల రూపాయల వసూలు చేసిన మహారాష్ట్రకు, 1 06 కోట్ల రూపాయలు వసూలు చేసిన మద్రాసుకు చెందుతుంది.

ఈ ఏడాది మొదటి మూడు నెలలలో పొదుపు సర్టిఫికెట్లు 16 22 కోట్ల రూపాయల మేరకు విక్రయింపబడ్డాయి.

గత ఏడాది ఈ కాలంలో జరిగిన విక్రయాలకంటె ఇవి నూటికి నూరుపాళ్ళు ఎక్కువ

ఆర్థికాభివృద్ధి ప్రారంభమైనప్పటి నుంచి పొదుపు పెరుగుదల హెచ్చింది

5.20 కోట్ల రూపాయల మేరకు విక్రయించడం ద్వారా సేవింగ్స్ సర్టిఫికెట్ల విక్రయంలో మహారాష్ట్ర ప్రథమ స్థానం పొందింది.

పశ్చిమబెంగాల్ 5.20 కోట్ల రూపాయలు గుజరాత్ 3.11 కోట్ల రూపాయలు మేరకు ఈ సర్టిఫికెట్లు విక్రయించినవి.

ధరవరలు

మిలియన్ మార్కెట్

విజయవాడ, ఆగస్టు 1—

వెండి 1 కిలో గ్రా	227.[illegible]
10 గ్రా	2.30

ధాన్యం

కొత్తది	27.00

అక్కడ్కు బియ్యం 100 కే. జిలు 67.5

కొబ్బరి నూనెలు (1000)

విజయవాడలో కొత్తది	200.00
పాతది	225.00
రాజమండ్రిలో కొత్తది	180.00
పాతది	205.00
అమలాపురంలో కొత్తది నెయ్యి	185.00
ఎండుది	205.00
పాలకొల్లులో కొత్తది	185.00
పాతది	210.00

బొంబాయి మార్కెట్

అముదం	162 00
వేరుశనగ	222.62
ఆవిసె గింజలు	87.50
వత్తి గింజలు	90.00



విజయవాడ.....శేషమహల్
విశాఖపట్నం.....పూర్ణా థియేటర్
రాజమండ్రి.....విజయాటాకీస్
తిరుపతి. అంబిక-శ్రీదుర్గా ఫిలిం డిస్ట్రిబ్యూటర్సు. విజయవాడ-3
సీడెడ్— జయలక్ష్మి పిక్చర్సు. గుంతకల్.
ఎస్టేట్సు— శ్రీవెంకటరమణ పిక్చర్సు. విజయవాడ-3



Printed and published by K. L. N. Prasad at Andhra Printers Ltd., VIJAYAWADA
Editor Narla Venkateswararao.